



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 75 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 24 నవంబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


### మహారాష్ట్రలో
# చరిత్ర తిరగరాసిన ఎన్డీయే



**మహారాష్ట్ర** : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి సాధించిన విజయం ఎన్నో రికార్డులు బద్దలు కొట్టింది. 288 సీట్లున్న మహారాష్ట్ర అసెంబ్లీలో ఏకంగా 229 సీట్లు సాధించిన మహాయుతి కూటమి చరిత్ర సృష్టించింది. ఎప్పుడో ఐదు దశాబ్దాల క్రితం కాంగ్రెస్ పార్టీ సాధించిన భారీ విజయం తర్వాత రాష్ట్రంలో ఏ పార్టీ కానీ, కూటమి కానీ ఇంత భారీ విజయాన్ని నమోదు చేసుకోలేదు. దీంతో మహాయుతి కూటమి సాధించిన విజయంపై దేశవ్యాప్త చర్చ జరుగుతోంది. 1972లో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. అప్పట్లో అసెంబ్లీలో మొత్తం 270 సీట్లు ఉండేవి. ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ నేత వసంత్ రావ్ నాయక్ ఉండేవారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ ఏకంగా 56.36 శాతం ఓటు శాతంతో 222 సీట్లు సాధించి చరిత్ర సృష్టించింది. ఆ ఎన్నికల్లో భారతీయ జనసంఘ్ కేవలం 7 సీట్లకు పరిమితమైంది. ఆ తర్వాత మరే పార్టీ కానీ కూటమి కానీ ఈ స్థాయి విజయాన్ని అందు కోలేకపోయింది. ఇప్పుడు ఆ రికార్డును తిరగరాసేలా మహారాష్ట్రలో మహాయుతి కూటమి అంతటి భారీ విజయం సాధించింది. ఈసారి ఎన్నికల్లో మహాయుతి సాధించిన మిగతా 2లో..

### తొలి అడుగులోనే
# విజయ ఢంకా..
## రాహుల్‌ను బీట్ చేసిన ప్రియాంక



**వయనాడ్** : ఇటీవల జరిగిన వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నిక బరిలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తనయురాలు ప్రియాంకా గాంధీ పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వయనాడ్ లో ప్రియాంకా గాంధీ తన సమీప ప్రత్యర్థి, సీపీఐ అభ్యర్థి సత్యన్ మొకేరిపై 4,08,036 ఓట్ల మెజారిటీతో విజయ దుందుభి మోగించారు. ఈ క్రమంలోనే తన సోదరుడు రాహుల్ గాంధీకి వయనాడ్ లో వచ్చిన 3.64 లక్షల ఓట్ల మెజారిటీ రికార్డును బద్దలు కొట్టారు. తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో దిగిన ప్రియాంకా గాంధీ వయనాడ్ నుంచి రికార్డు విజయం సాధించి తొలిసారి లోక్ సభలో అడుగుపెట్టబోతున్నారు. 2024 ఎన్నికల్లో వయనాడ్, రాయ్ బరేలీ రెండు చోట్ల రాహుల్ గాంధీ గెలవగా...ఆయన బరేలీని ఎన్నుకున్నారు. దీంతో, వయనాడ్ కు ఉప ఎన్నిక అనివార్యమైంది. తాజా గెలుపుతో వయనాడ్ లోక్‌సభ స్థానంలో అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిచిన అభ్యర్థిగా ఆమె రికార్డు సృష్టించారు. తన సోదరిని వయనాడ్ బరిలో నిలుపుతానని నియోజకవర్గ ప్రజలకు రాహుల్ గతంలో హామీనిచ్చారు. ఈ క్రమంలోనే వయనాడ్ ఓటర్లు ఆమెను భారీ మెజారిటీతో గెలిపించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ఇప్పటివరకూ బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రియాంకా గాంధీ వయనాడ్ ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ముందు సుముఖత చూపలేదట. కాంగ్రెస్ పార్టీకి మిగతా 2లో..

## మహారాష్ట్రలో మహాయుతి కూటమి చారిత్రక విజయం సాధించింది : చంద్రబాబు

మోదీ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకానికి ఇది నిదర్శనమన్న చంద్రబాబు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో బీజేపీ, శివసేన (షిండే), ఎన్సీపీ (అజిత్ పవార్) పార్టీలతో కూడిన మహాయుతి కూటమి (ఎన్డీయే) ప్రభంజనం సృష్టించింది. మహారాష్ట్ర అసెంబ్లీలో 288 స్థానాలు ఉండగా... మహాయుతి కూటమి 222 స్థానాల్లో ముందంజలో ఉంది. విపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి 53 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. మిగిలిన స్థానాల్లో ఇతరుల ఆధిక్యం కొనసాగుతోంది. ఈ క్రమంలో, మహారాష్ట్ర ఎన్నికలపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు. మహారాష్ట్రలో చారిత్రక విజయం సాధించిన మహాయుతి కూటమికి శుభాకాంక్షలు అంటూ ట్వీట్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం కొనసాగుతోందని చెప్పడానికి ఈ విజయమే నిదర్శనమని పేర్కొన్నారు. వ్యూహాత్మక దార్శనికత, గుణాత్మక మార్పు దిశగా ప్రభుత్వ విధానాలు, ప్రజల పట్ల ప్రేమాభిమానాలతో వికసిత్ భారత్ కు బాటలు పరుస్తున్న మోదీని ప్రజలు మరోసారి విశ్వసించారని చంద్రబాబు వివరించారు.



### 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు...
# బీజేపీ కూటమిదే హవా

2అసోం, బీహార్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, ఉత్తరాఖండ్‌లో అన్ని సీట్లు బీజేపీ కూటమివే
రాజస్థాన్, యూపీ, మధ్యప్రదేశ్‌లలో మెజార్టీ సీట్లలో బీజేపీ కూటమి గెలుపు
కర్ణాటక, బెంగాల్, పంజాబ్‌లలో ఒక్క సీటూ గెలుచుకోని బీజేపీ
రెండు లోక్ సభ స్థానాల్లో ఒకచోట కాంగ్రెస్, మరోచోట బీజేపీ గెలుపు

**మహారాష్ట్ర** :మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు 15 రాష్ట్రాల్లో 48 అసెంబ్లీ స్థానాలకు, 2 లోక్ సభ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగాయి. మహారాష్ట్రలో బీజేపీ ఆధ్వర్యంలోని మహాయుతి, ఝార్ఖండ్ లో జేఎంఎం-కాంగ్రెస్ కూటమి విజయం సాధించింది. ఉప ఎన్నికలు జరిగిన 48 అసెంబ్లీ స్థానాల్లో మెజార్టీ సీట్లు ఎన్డీయే గెలుచుకుంది. అసోంలో ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగగా... ఐదింట ఎన్డీయే కూటమి విజయం సాధించింది. బీహార్‌లో నాలుగు చోట్ల ఉప ఎన్నికలు జరగగా... ఎన్డీయే కూటమే గెలుపొందింది. బీజేపీ రెండు చోట్ల, కూటమి పార్టీలైన హిందుస్థానీ అవామీ మోర్చా, జేడీయూ ఒక్కోచోట విజయం సాధించాయి. ఛత్తీస్‌గడ్, గుజరాత్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఒక్కోచోట ఉప ఎన్నిక జరగగా... అక్కడ కూడా బీజేపీ గెలిచింది. రాజస్థాన్‌లో ఏడు స్థానాలకు ఉప ఎన్నిక జరగగా... ఐదింట బీజేపీ, ఒకచోట కాంగ్రెస్, మరొకచోట భారత్ ఆదివాసీ పార్టీ విజయం సాధించాయి. యూపీలో తొమ్మిది స్థానాలకు మిగతా 2లో..

### మహారాష్ట్ర ఎన్నికల్లో మహాయుతి కూటమి
# విజయంపై ప్రధాని మోదీ స్పందన

- నేడు మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు
- మహారాష్ట్రలో బీజేపీ కూటమిదే విజయం
- హర్షం వ్యక్తం చేసిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. మహారాష్ట్ర అసెంబ్లీలో 288 స్థానాలు ఉండగా... మ్యాజిక్ ఫిగర్ 145. మ్యాజిక్ ఫిగర్ ను ఎప్పుడో దాటేసిన మహాయుతి కూటమి (బీజేపీ-శివసేన షిండే వర్గం, ఎన్సీపీ అజిత్ పవార్ వర్గం) 232 స్థానాల్లో విజయం ఖాయం చేసుకుంది. విపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి 52 స్థానాల్లో ముందంజ మిగతా 2లో..

# అసెంబ్లీలో ఆర్థిక కమిటీల ఎన్నిక

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఫైనాన్షియల్ కమిటీల్లో భాగంగా శాసనసభ ప్రజాపద్దుల కమిటీ (పబ్లిక్ అకౌంట్స్ కమిటీ), శాసనసభ అంచనాల కమిటీ (ఎస్టిమేట్స్ కమిటీ) మరియు ప్రభుత్వ సంస్థల కమిటీ (పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ) లకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను శాసన సభ నుండి సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర శాసనసభ కమిటీ హాల్‌లో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం

ఏపీ అసెంబ్లీ ఫైనాన్షియల్ కమిటీ సభ్యుల ఎన్నిక
ఎన్నికను బహిష్కరించిన వైసీపీ
ఎన్నికైన సభ్యుల పేర్లను శాసనసభలో
ప్రకటించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

పవన్ కల్యాణ్ సహా కూటమి ఎమ్మెల్యేలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. వైసీపీ ఓటింగ్‌ను బహిష్కరించింది. అసెంబ్లీ సంప్రదాయకంగా ప్రతిపక్ష పార్టీకి పీఏసీ చైర్మన్ పదవి అప్పగిస్తారన్న భావనతో వైసీపీ సీనియర్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తొలుత నామినేషన్ దాఖలు చేశారు. అయితే శాసనసభలో వైసీపీ ప్రతిపక్ష హోదా లేకపోవడంతో సభ్యుల గెలుపుకు అవసరమైన బలం లేకపోవడంతో కూటమి ఎమ్మెల్యేలు మిగతా 2లో..



### శ్రీవారి లడ్డూ వ్యవహారంలో
# సిట్ దర్యాప్తు ప్రారంభం



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్** : తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించారన్న అంశం తీవ్ర స్థాయిలో దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశంపై సీబీఐ పర్యవేక్షణలో విచారణ జరపాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో మిగతా 2లో..

## జగన్ ఏం చేసినా తప్పు...
## చంద్రబాబు ఏది చేసినా ఒప్పా?: గుడివాడ అమర్‌నాథ్

సెగ పుట్టిస్తున్న 'సెకీ'తో గత ప్రభుత్వం ఒప్పందం
ఈ ఒప్పందం ద్వారా అప్పటి సీఎం జగన్‌కి భారీ మొత్తంలో లంచం అందినట్టు కథనాలు
ఈ నేపథ్యంలోనే జగన్ అవినీతి అంతర్జాతీయ స్థాయి దాటిందంటూ టీడీపీ నేతల విమర్శ
టీడీపీ శ్రేణులు చేస్తున్న విమర్శలపై మాజీ మంత్రి మండిపాటు



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్**

జగన్ ఏం చేసినా తప్పు... చంద్రబాబు ఏది చేసినా ఒప్పు అన్నట్లుగా టీడీపీ నేతలు మాట్లాడుతున్నారని మాజీ మంత్రి, వైసీపీ కీలక నేత గుడివాడ అమర్‌నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సెకీ)తో 2021లో పంపిణీ సంస్థలు కుదుర్చుకున్న ఒప్పందాల్లో అప్పటి ముఖ్యమంత్రి జగన్‌కి భారీ మొత్తంలో లంచాలు అందాయని అమెరికా దర్యాప్తు సంస్థలు ఆరోపించినట్టు కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే వైసీపీ అధినేత అవినీతి అంతర్జాతీయ స్థాయి దాటిందంటూ టీడీపీ శ్రేణులు చేస్తున్న విమర్శలపై మాజీ మంత్రి ఫైర్ అయ్యారు. చంద్రబాబు హయాంలో యూనిట్ విద్యుత్ రూ. 6.99లకు కొనుగోలు చేస్తే లేని తప్పు... జగన్ కేవలం యూనిట్ విద్యుత్ రూ. 2.49లకే కొనుగోలు మిగతా 2లో..

### అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం
## ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు- ఏడుగురి మృతి
## 5 లక్షలు ప్రకటించిన చంద్రబాబు..!

ఇద్దరు ఘటన స్థలంలోనే దుర్మరణం
మరో ఐదుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
మృతులంతా ఒకే గ్రామానికి చెందినవారు

**అనంతపురం, విశ్వంవాయిస్ న్యూస్**

అనంతపురం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఆటోను ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటనలో ఏడుగురు మృతి చెందారు. గార్లదిన్నె మండలం తలగాసిపల్లి క్రాస్ వద్ద ఈ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వ్యవసాయ మిగతా 2లో..




## ఫిర్యాదులపై కఠినంగా వ్యవహరించాలి : పవన్ కల్యాణ్

ప్రభుత్వ భూముల ఆక్రమణ, బలవంతపు భూసేకరణలపై పవన్ కు అనేక ఫిర్యాదులు
ఫిర్యాదులపై పోలీసు శాఖ చర్యలు తీసుకోవాలన్న పవన్
తమ ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని తీసుకొచ్చిందని వెల్లడి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ తనకు వస్తున్న వివిధ ఫిర్యాదులపై ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, దేవాదాయ శాఖ పరిధిలోని ప్రభుత్వ భూముల ఆక్రమణలతో పాటు ప్రైవేటు భూముల ఆక్రమణలపై అనేక ఫిర్యాదులు అందుతు న్నాయని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులపై అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు కాకినాడ పోలీసులు తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదులపై కఠినంగా వ్యవ హరించాలని పవన్ సూచించారు. ఫిర్యా దులపై ప్రాధాన్యతను ఇస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని చెప్పారు. ఈ సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి తమ ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయడం, రాష్ట్ర వనరులను రక్షించడంలో, నేరస్థులను బాధ్యులను చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని పవన్ కల్యాణ్ రాసుకొచ్చారు.

(మొదటిపేజీ తరువాయి)

## చరిత్ర తిరగరాసిన ఎన్డీయే

విజయం ఓ రికార్డు అయితే అందులో బీజేపీ సాధించిన సీట్లు, ఓట్లు మరో ఎత్తుగా మారాయి. ప్రస్తుతం తాజా ఫలితాలను బట్టి చూస్తే మహాయుతి కూటమి 229 సీట్లు గెల్చుకునేలా ఉంది. ఇందులో బీజేపీ ఒక్కటే 133 సీట్లు గెల్చుకుంటోంది. బీజేపీ స్ట్రైక్ రేట్ 89.26 శాతంగా ఉంది. అలాగే శివసేన షిండే గ్రూప్ 64.63 శాతం స్ట్రైక్ రేట్, ఎన్సీపీ అజిత్ పవార్ వర్గం 66 శాతం స్ట్రైక్ రేట్ సాధిస్తోంది. మరోవైపు విపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి మాత్రం 53 సీట్లకు పరిమితమయ్యేలా ఉంది. విపక్ష కూటమిలో అత్యధిక స్ట్రైక్ రేట్ శివసేన ఉద్ధవ్ వర్గానికే ఉంది.

## విజయ ఢంకా..

కంచుకోట అయిన వయనాడ్ నుంచి ప్రియాంకా గాంధీని పోటీకి దింపాలని ఖర్గే ప్రతిపాదించారట. అయితే, అప్పటివరకూ ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయని ప్రియాంకా గాంధీ...ఖర్గే ప్రతిపాదనను ఒప్పుకునేందుకు ముందు సంశయించారట. అయితే, సోనియా, రాహుల్ ల ప్రోద్బలంతో ఆమె పోటీకి ఒప్పుకున్నారట.

## బీజేపీ కూటమిదే హవా

ఉప ఎన్నిక జరగగా... ఆరుచోట్ల బీజేపీ, రెండు స్థానాల్లో ఎస్పీ, ఒకచోట ఆర్ఎల్డీ గెలుపొందాయి. మధ్యప్రదేశ్‌లో రెండు స్థానాలకు ఉప ఎన్నిక జరగగా... ఒకచోట కాంగ్రెస్, ఒకచోట బీజేపీ గెలిచాయి.

ఈ రాష్ట్రాల్లో బీజేపీయేతర పార్టీలు కర్ణాటకలో మూడుకు మూడు స్థానాల్లో కాంగ్రెస్, మేఘాలయలో ఒక స్థానానికి ఉప ఎన్నిక జరగగా నేషనల్ పీపుల్స్ పార్టీ, పంజాబ్‌లో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగగా మూడు చోట్ల ఆమ్ ఆద్మీ పార్టీ, ఒకచోట కాంగ్రెస్, సిక్కింలోని రెండు స్థానాల్లో సిక్కిం క్రాంతి కారీ మోర్చా, పశ్చిమ బెంగాల్‌లో ఆరు చోట్ల ఉప ఎన్నికలు జరగగా... ఆరింట తృణమూల్ కాంగ్రెస్ గెలుపొందాయి. రెండు లోక్ సభ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు జరగగా... ఒకచోట కాంగ్రెస్, మరోచోట బీజేపీ గెలిచింది. వయనాడ్ లోక్ సభ స్థానం నుంచి ప్రియాంక గాంధీ విజయం సాధించింది. నాందేడ్ నుంచి బీజేపీ అభ్యర్థి సంతకుక్ రావ్ గెలుపు ముంగిట నిలిచారు.

## విజయంపై ప్రధాని మోదీ స్పందన

వేసింది. ఈ నేపథ్యంలో, మహాయుతి కూటమి విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. అభివృద్ధి, సుపరిపాలన గెలిచాయని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక విజయం అందించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మహారాష్ట్ర ఓటర్లు, మహిళలు, యువతకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని వెల్లడించారు. ఐక్యంగా ఉండడం వల్ల మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని అభిప్రాయపడ్డారు. మహారాష్ట్ర అభ్యున్నతికి మహాయుతి కూటమి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఇక, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపైనా ప్రధాని స్పందించారు. ఝార?ండ్ లో అధికార జేఎంఎం కూటమి విజయం సాధించినందుకు అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. అయితే, విపక్షంగా ప్రజల సమస్యలను లేవనెత్తడంలో, రాష్ట్రం కోసం పనిచేయడంలో ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.

## అసెంబ్లీలో ఆర్థిక కమిటీల ఎన్నిక

పోటీకి బరిలో దిగారు. కమిటీల్లో సభ్యుడుగా ఎన్నిక అవ్వాలంటే 20 ఓట్లు రావాలి. కానీ వైసీపీకి శాసనసభలో 11 మంది మాత్రమే ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ నేపథ్యంలో నామినేషన్ దాఖలు చేసినప్పటికీ ఓటింగ్‌కు వైసీపీ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. కాగా, ఓట్ల లెక్కింపు కార్యక్రమం పూర్తయిన తర్వాత కమిటీల వారీగా ఎన్నికైన సభ్యుల పేర్లను శాసనసభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. ప్రజా పద్దుల కమిటీ సభ్యులుగా ఆనంద బాబు నక్కా, ఆరిమిల్లి రాధాకృష్ణ, అశోక్ రెడ్డి ముతుముల, బూర్ల రామాంజనేయులు, బి. జయనాగేశ్వర్ రెడ్డి, కొల్లా లలిత కుమారి, శ్రీ రాజగోపాల్ శ్రీరామ్, శ్రీ రామాంజనేయులు పులపర్తి, విష్ణుకుమార్ రాజు పెన్మెత్స ఎంపికైనట్లు ప్రకటించారు. అంచనాల కమిటీ సభ్యులుగా అఖిల్ ప్రియ భూమా, బండారు సత్యానంద రావు, జయకృష్ణ నిమ్మక, జోగేశ్వరరావు వేగుళ్ల, కందుల నారాయణరెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, పార్థసారథి వాల్మీకి, పసిం సునీల్ కుమార్, ఏలూరి సాంబశివరావు ఎంపికైనట్లు ప్రకటించారు. ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ సభ్యులుగా అయితా బత్తుల ఆనందరావు, ఈశ్వర్ రావు నడికుడిటి, గిడ్డి సత్యనారాయణ, గౌతు శిరీష, కూన రవికుమార్, కుమార్ రాజా వర్ల, ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన), తెనాలి శ్రావణ్ కుమార్, వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఎంపికైనట్లు ప్రకటించారు.

## సిట్ దర్యాప్తు ప్రారంభం

తిరుమలలో కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ బృందం దర్యాప్తు ప్రారంభించింది. తిరుపతికి శుక్రవారం సిట్ బృందం చేరుకుంది. నలుగురు డీఎస్పీలు, సీఐ, ఎస్ఐలతో కూడిన సిట్ బృందం తిరుపతి, తిరుమలలో పర్యటించనుంది. ఈ క్రమంలో తిరుపతిలో భూదేవి కాంప్లెక్స్ లో తాత్కాలిక కార్యాలయం ఏర్పాటు చేశారు. కల్తీ నెయ్యి కేసులో సిట్ బృందం పూర్తి స్థాయి విచారణ జరిపి సీబీఐ డైరెక్టర్‌కు నివేదిక సమర్పించనుంది. డీఎస్పీలు సీతారామాంజనేయులు, శివ నారాయణ స్వామి, కృష్ణమోహన్, వెంకట్రామయ్యలు నాలుగు బృందాలుగా ఏర్పడి విచారణ చేయనున్నారు. నెయ్యి సరఫరా చేసిన ఏఆర్ డెయిరీ ఫుడ్స్‌తో పాటు తిరుమలలో లడ్డూ పోటు, విక్రయ కేంద్రాలు, ముడిసరుకు పరిశీలించనున్నారు. అలాగే లడ్డూ తయారీలో పాల్గొనే శ్రీవైష్ణవులను సిట్ బృందం ప్రశ్నించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

## జగన్ ఏం చేసినా తప్పు... చంద్రబాబు ఏది చేసినా ఒప్పా?:

చేస్తే మాత్రం అది పెద్ద తప్పు అన్నట్లుగా దుష్ప్రచారం చేయడం ఏమిటని అమర్‌నాథ్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెకీతో గత ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటే అదానీతో రాష్ట్ర ప్రభుత్వానికి ఏం సంబంధం? ఎక్కడ అవినీతి జరిగిందంటూ ప్రశ్నించారు. సరే తప్పు జరిగిందని భావిస్తే గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని ఈ కూటమి సర్కార్ రద్దు చేస్తుందా? అని నిలదీశారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

కూలీలు పొలం పనులు ముగించుకుని ఆటోలో ఇళ్లకు వెళుతుండగా... ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఘటన స్థలంలో ఇద్దరు దుర్మరణం చెందగా... ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో ఐదుగురు మృతి చెందారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. కాగా, మృతులను తాతయ్య (55), రామాంజనమ్మ (48), చిన నాగమ్మ (48), పెద నాగమ్మ (60), జయరాముడు, చిన నాగన్న, కొండమ్మగా గుర్తించారు. మృతులంతా పుట్లూరు మండలం ఎల్లుట్ల గ్రామానికి చెందినవారు. ఒకేసారి ఏడుగురు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఎల్లుట్ల గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.

ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లాలో రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు స్పందించారు. ఆటోలో ప్రయాణిస్తున్న వ్యవసాయ కార్మికులు మృత్యువాత పడటంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం కూలీ పనులకు వెళ్లొస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోవడంపై చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఒక్కో మృతుని కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం నుంచి పరిహారం ప్రకటించారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

అటు ఆటో ప్రమాదంపై హోంమంత్రి అనిత కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొలం పనులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న ఆటోను బస్సు ఢీకొని వ్యవసాయ కూలీలు ఏడుగురు చనిపోవడం శోచనీయమన్నారు. ప్రమాదంలో గాయపడిన ఆరుగురు క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అదించాలని అధికారులను ఆదేశించారు. స్థానికంగా ఉన్న పోలీసులతో పాటు వైద్య సిబ్బందిని అలర్ట్ చేసి బాధితుల్ని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

# పిఠాపురం ప్రజలకు శుభవార్త చెప్పిన ఏపీ ప్రభుత్వం.. ఉత్తర్వులు జారీ




**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్య ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని పిఠాపురం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గత ఎన్నికల్లో ఆయన అక్కడి నుంచి 70వేల పై చిలుకు ఓట్ల భారీ మెజారిటీతో విజయాన్ని కైవసం చేసుకున్నారు. ఆ సందర్భంగా పవన్ పిఠాపురం ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ ప్రాంతాన్ని, చుట్టుపక్కల ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని చెప్పారు. తాజాగా తన హామీని నిలబెట్టుకున్నారు. పిఠాపురం ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఆఫ్ పిఠాపురం (పిఠాపురం ప్రాంత అభివృద్ధి సంస్థ)ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీచేశారు.

**ప్రాజెక్ట్ డైరెక్టర్ గా సీనియర్ ఆర్డీవో**

ముందుగా పిఠాపురం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ(పాడా)గా ఏర్పాటు చేద్దామనుకున్నారు. తర్వాత పేరు మార్చారు. దీనికి ఇటీవలే కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పిఠాపురంలో ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తారు. సీనియర్ ఆర్డీవోను పనులు పర్యవేక్షించేలా ప్రాజెక్ట్ డైరెక్టర్ గా నియమిస్తారు. పిఠాపురంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల ఆర్థిక అభివృద్ధి, పేదరిక నిర్మూలనకు ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు చేస్తారు. ఇక్కడి ప్రజల జీవన ప్రమాణాలను పెంచేలా నిర్ణయాలు తీసుకుంటారు.

**రూ.39 కోట్లు మంజూరు చేశారు**

కేబినెట్ ఆమోదం తెలిపినదాని ప్రకారం పిఠాపురం పట్టణంలో ఉన్న 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మారుస్తారు. దీనికి దాదాపు రూ.39 కోట్లు ఖర్చుచేయనున్నారు. దీనివల్ల పిఠాపురం పరిధిలోని ఎనిమిది మండలాల ప్రజలకు వైద్యసేవలు అందుతాయి. ప్రస్తుతం ఇక్కడ 20 మంది ఉద్యోగులు ఉండగా కొత్తగా 66 పోస్టులు రాబోతున్నాయి. పిఠాపురంలో ఆర్టీసీ బస్టాండ్ ను అభివృద్ధి చేయడంతోపాటు రోడ్ల మరమ్మతులకు రూ.3 కోట్లు, గ్రామీణ ప్రాంతాల రోడ్లకు రూ.10 కోట్లు కేటాయించారు. అలాగే రామ్ చరణ్ - ఉపాసన దంపతులు కూడా పిఠాపురంలో కొంత భూమిని కొనుగోలు చేశారు. ఇందులో అపోలో ఆసుపత్రిని నిర్మించబోతున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించేందుకు, పవన్ కల్యాణ్ కు మంచిపేరు వచ్చేలా వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. త్వరలోనే ఆసుపత్రి నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నారు.

# జమిలి పై చంద్రబాబు బిగ్ ట్విస్ట్ .!!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. వైసీపీ లక్ష్యంగా కూటమి వ్యూహాత్మకంగా వ్యవహరి స్తోంది. కూటమిని ఫిక్స్ చేసేందుకు వైసీపీ ప్రయత్నిస్తోంది. ఈ సమయంలోనే జమిలి ఎన్నికల పైన చర్చ జరుగుతోంది. కేంద్రం వేస్తున్నఅడుగులకు అనుగుణంగా 2027లోనే జమిలి ఎన్నికల కు అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అయితే, తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు జమిలి ఎన్నికలు.. ఏపీలో పోలింగ్ పైన తేల్చేసారు. ఎన్నికలు ఎప్పుడో క్లారిటీ ఇచ్చారు. జమిలి పై కసరత్తు కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా జమిలి ఎన్నికల పైన కసరత్తు చేస్తోంది. ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో బిల్లు సైతం ప్రవేశ పెడతారనే అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలతోనూ ప్రధాని మోదీ ప్రత్యేకంగా జమిలి అంశం పైన చర్చించారు. హర్యానా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం తరువాత జరిగిన ఎన్డీఏ సమావేశంలో పాల్గొన్న చంద్రబాబు ఆ వెంటనే జమిలికి మద్దతుగా వ్యాఖ్యలు చేసారు. జమిలికి తాము పూర్తిగా సహకరిస్తామని వెల్లడించారు. ఢిల్లీ కేంద్రంగా జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న వైసీపీ సైతం జమిలి ఖాయం అయితే 2027లోనే ఎన్నికలు జరుగుతాయనే అంచనాతో ఉంది. "ఉచిత బస్సు, రైతు భరోసా అమలు ముహూర్తం ఖరారు..!!" 2029లోనే ఎన్నికలు ఇక, ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు జమిలి పైన కీలక వ్యాఖ్యలు చేసారు. మీడియాతో ఇష్టాగోష్టిలో చంద్రబాబు జమిలి పైన స్పందించారు. దేశంలో జమిలి వచ్చినా రాష్ట్రంలో మాత్రం షెడ్యూల్ ప్రకారం 2029లోనే ఎన్నికలు ఉంటాయని చంద్రబాబు స్పష్టం చేసారు. ముందస్తు ఉండవని తేల్చి చెప్పారు. అయితే, జమిలి



నిర్వహణ పైన కేంద్రం ఆలోచన ఏంటనేది ఈ పార్లమెంట్ సమావేశాల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. జమిలి ముందే జనగణన, నియోజకవర్గాల పునర్విభజన పూర్తి చేయాల్సి ఉంది. దీంతో, 2029కే కేంద్రం జమిలి నిర్వహణ కు మొగ్గు చూపుతుందా.. లేక, ముందుగానే దేశ వ్యాప్తంగా జమిలి దిశగా నిర్ణయం తీసుకుంటుందా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఏపీలో ఎన్నికలపై అయితే, చంద్రబాబు ఏపీలో మాత్రం 2029 లోనే ఎన్నికలు ఉంటాయని చెప్పటం పైన రాజ కీయంగా చర్చ మొదలైంది. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కేంద్రం తీసుకురానున్న వక్ఫ్ బిల్లుపై పార్టీ ఎంపీలకు చంద్రబాబు కీలక సూచనలు చేసారు. ముస్లిం వర్గాల మనోభావాలను తాను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పెద్దలకు వివరించానని చెప్పారు. వాళ్లు కూడా తొందరపడే ఉద్దేశంలో లేరనే అనుకుంటున్నానని వ్యాఖ్యానించారు.

# వైసీపీకి మరో భారీ షాక్

## ఎమ్మెల్సీ పదవికి వెంకటరమణ రాజీనామా



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైసీపీ లక్ష్యంగా కూటమి అడుగులు వేస్తోంది. వైసీపీ ఎన్నికల్లో ఓటమి తరువాత ఆ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు కూటమి పార్టీల్లో చేరుతున్నారు. రాజ్యసభ సభ్యులతో పాటుగా పలువురు ఎమ్మెల్సీలు పార్టీకి దూరం అయ్యారు. నాడు అధికారంలో ఉన్న సమయంలో జగన్ ఏరి కోరి తెచ్చుకొని ఎమ్మెల్సీగా చేసిన క్రిష్ణా జిల్లాకు చెందిన మరో నేత పార్టీతో పాటుగా మండలి సభ్యత్వానికి రాజీనామా చేసారు. మరి కొందరు ఇదే బాట పడుతున్నారనే ప్రచారం వేళ వైసీపీ ముఖ్య నేతలు అలర్ట్ అయ్యారు.

వైసీపీ ఎమ్మెల్సీ జయమంగళం వెంకట రమణ వైసీపీకి రాజీనామా చేసారు. పార్టీతో పాటుగా ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఎమ్మెల్సీగా తన రాజీనామా లేఖ మండలి చైర్మన్ మోషెన్‌రాజుకు పంపారు. 2009 లో ఆయన టీడీపీ నుంచి కైకలూరు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014 లో బీజేపీ నుంచి కామినేని శ్రీనివాస్ పొత్తులో భాగంగా గెలిచి మంత్రి అయ్యారు. 2019లో టీడీపీ సీటు ఇచ్చినా వైసీపీ అభ్యర్థి దూలం నాగేశ్వర రావు చేతిలో ఓడిపోయారు. ఆ తరువాత వైసీపీలో చేరారు. ఆయనకు జగన్ ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతూనే పార్టీని వీడారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన జయమంగళం వెంకటరమణ ఇప్పుడు జనసేన వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ మేరకు స్థానిక కూటమి నేతలు ఆయనతో చర్చలు చేసినట్లు సమాచారం. కాగా, ఇప్పటికే పలువురు వైసీపీ ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేసారు. వీటి పై చైర్మన్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. తమ రాజీనామాలు ఆమోదించాలని కోరుతూ తాజా సమావేశాల్లో రాజీనామా చేసిన సభ్యులు ఆందోళన చేసారు. ఇక, ఇప్పుడు క్రిష్ణా జిల్లాలో పలువురు వైసీపీ నేతల పైన కేసులు నమోదయ్యాయి. వారంతా మౌనంగా ఉన్నారు. మరి కొందరు వైసీపీ ముఖ్య నేతలు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు.

దీంతో..ఇప్పుడు జిల్లాలో పార్టీ బలోపేతం కోసం జగన్ ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## మహారాష్ట్ర ఇలా చేస్తుందనుకోలేదు

### ఉద్ధవ్ థాక్రే షాకింగ్ రియాక్షన్..!

**మహారాష్ట్ర** : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాభవంపై శివసేన ఉద్ధవ్ వర్గం నేత ఉద్ధవ్ థాక్రే స్పందించారు. మహా రాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీయే సునామీ సృష్టించిందని అంగీకరిస్తూనే సంచలన వ్యాఖ్యలు చేశారు. మహాయుతి కూటమిపైనా, మహారాష్ట్ర ప్రజలపైనా ఉద్ధవ్ థాక్రే షాకింగ్ కామెంట్స్ చేశారు. ఇవాళ వెలువడిన ఫలితాల్లో మహా వికాస్ అఘాడీ ఘోర పరాజయంపై ఉద్ధవ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి. మహారాష్ట్రలో ఎన్డీయే కూటమి భారీ విజయంపై స్పందిస్తూ సునామీ లాంటి విజయం సాధించడానికి అసలు వారేం చేశారంటూ ఉద్ధవ్ థాక్రే ప్రశ్నించారు. మహారాష్ట్ర ప్రజల మద్దతుకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్ధవ్..ఇంతటి విజయం వెనుక ఉన్న మర్మాన్ని ఆయన ప్రశ్నించారు. ఈ ఫలితాలను కెరటం అనే దాని కంటే సునామీ అనాలంటూ వ్యంగాస్త్రాలు సంధించారు. కానీ ఈ స్థాయి విజయం కోసం వారు ఏమి చేశారో తనకు అర్థం కాలేదన్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో గెలిచిన ఎన్డీయే కూటమికి ఉద్ధవ్ థాక్రే అభినందనలు తెలిపారు. అయితే మహాయుతి విజయంలో కీలకంగా మారిన లడ్కీ బహిన్ యోజన పథకం సక్రమంగా అమలు చేస్తారని, మరో ఎన్నికల గిమ్మిక్కు చేయరని ఆశిస్తున్నట్లు ఉద్ధవ్ తెలిపారు. రైతుల అప్పులు తీరుస్తారని, వారు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తారని ఆశిస్తున్నట్లు ఉద్ధవ్ పేర్కొన్నారు. కోవిడ్ సమయంలో తనను కుటుంబ పెద్దగా భావించి అండగా నిలిచిన మహారాష్ట్ర.. ఇప్పుడిలా ప్రవర్తిస్తుందంటే తాను నమ్మలేకపోతున్నట్లు ఉద్ధవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



# ప్రపంచ కుబేరుడిగా మస్క్ మరో చరిత్ర!



**వాషింగ్టన్** : అవును... అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విక్టరీ తర్వాత ఎలాన మస్క్ కు శుక్రమహర్దశ పీక్స్ కి చేరిందనే కా మెంట్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అప్ప టికే ప్రపంచ కుబేరుడు.. ఇక ఇటీవల అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయంలో కీలక పాత్ర పోషించారు.. మరోపక్క ట్రంప్ కేబినెట్ లో కీలక భూమిక పోషిం చబోతున్నారు.. దీంతో... ఆ కుబేరుడి సంపద మరింత భారీగా పెరిగిపోతోంది. ఈ సమయంలో సరికొత్త రికార్డ్ నమోదైంది. అవును... అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విక్టరీ తర్వాత ఎలాన మస్క్ కు శుక్రమహర్దశ పీక్స్ కి చేరిందనే కామెంట్లు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్పేస్ ఎక్స్ అధినేత, ఎలాన్ మస్క్ నికర సంపద 334.3 బిలియన్ డాలర్లకు చేరుకుందని తెలుస్తోంది. ఈ మేరకు నివేదికలు తెరపైకి వస్తోన్నాయి! వాస్తవానికి అమెరికా అధ్యక్ష ఎన్నికల రోజే (నవంబర్ 5) టెస్లా స్టాక్ 40 శాతం పెరగా.. శుక్రవారం ఒక్కరోజే 3.8 శాతం పెరిగిందని అంటున్నారు. దీంతో.. మస్క్ సంపద 320 బిలియన్ డాలర్ల మార్కు దాటేసిందని అంటున్నారు. ఫోర్బ్స్ జాబితా ప్రకారం టాప్ లో ఉన్న ఆర్నాల్డ్ నికర సంపద 223 బిలియన్ డాలర్లు అని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ తో సన్నిహిత సంబంధాల కారణంగా ఎలాన్ మస్క్ సంపద భారీగా పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం మస్క్ నికర సంపద 334.3 బిలియన్ డాలర్లుగా ఉంది.. ఇది ప్రపంచ కుబేరుడిగా సరికొత్త చరిత్ర అని అంటున్నారు. కాగా... ఇటీవల జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కు స్పేస్ ఎక్స్ అధినేత మద్దతు తెలిపిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ట్రంప్ తరుపున ప్రచారం చేయడమే కాకుండా.. పెద్ద ఎత్తున నిధులు సమకూర్చినట్లు చెబుతారు! దీంతో... ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాన్ మస్క్ ను ప్రత్యేకంగా అభినందించారు ట్రంప్. ఇదే సమయంలో... డిపార్ట్ మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ సంయుక్త సారథులుగా వివేక్ రామస్వామితో పాటు ఎలాన్ మస్క్ ను నియమించారు. దీంతో.. ట్రంప్ సంపద పరుగులు పెట్టడంలో ఈ అంశం పాత్ర కూడా ఉందని అంటున్నారు పరిశీలకులు!



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** పేదలకు ఆప్తుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొనియాడారు. వైద్యం ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న పలువురికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కళ్యాణ మండపంలో చెక్కులను అందజేశారు. వీరిలో నియోజకవర్గంలోని గ్రామాలవారీ వారి వివరాలు,

1.మోటిపల్లి నాగేశ్వరరావు బడుగువానిలంక గ్రామం 71100 /- రూ. 2.వక్కపట్ల పద్మావతి పినపాళ్ళ గ్రామం 1194600 /- రూ. 3.చిటికెన తేజ వరప్రసాద్ జొన్నాడ గ్రామం 70000 /- రూ. 4.ఆకుల జయబాబు ఆలమూరు గ్రామం 38129 /- రూ. 5.యాతం లక్ష్మి ఆత్రేయపురం గ్రామం 43600 /- రూ. 6.శీలం రామకృష్ణ కొత్తపేట గ్రామం 115100 /- రూ.

7.బండారు రేవంత్ రాజా వినయ్ కుమార్ వాడపాలెం 28280 /- రూ.

8.ముత్యాల వెంకట సత్య స్వామి కొత్తపేట గ్రామం 216000 /- రూ. 9.తొరటి వెంకట లక్ష్మి ఏనుగుమహల్ 80044 /- రూ. 10.కొప్పిశెట్టి లక్ష్మణరావు కంద్రిగ గ్రామం 105343 /- రూ. 11.వాసంశెట్టి వెంకట లక్ష్మి అవిడి గ్రామం 32500 /- రూ. 12.పడాల సత్యనారాయణ రెడ్డీ గోపాలపురం గ్రామం 60000 /-రూ. 13.తమనంపూడి సుబ్బారెడ్డి గోపాలపురం గ్రామం 180600 /- రూ. చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 22 లక్షల 35 వేల 296 రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంతి చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. పేదలను ఆదుకోవడంలో గాని, అండగా ఉండటంలో గానీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుంటారని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, ధరణాల రామకృష్ణ, చింతం కృష్ణమూర్తి, ముత్యాల బాబ్జీ, బండారు బులితాత, యల్లమెల్లి జగన్మోహన్, బూసి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయిల్ దొంగతనం చేస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి గ్రామంలో ఓఎన్జీసి వెల్ నుండి ఆయిల్ దొంగతనం చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు.. వీరితో పాటు దొంగిలించిన ఆయిల్ కొనుగోలు చేసి విక్రయిస్తున్న మరో వ్యక్తి అరెస్ట్ చేసిన పోలీసులు నిందితులు గూడాల రమేష్, జోగి ధనరాజు, పంజా నూకరాజు గా గుర్తింపు దొంగిలించిన వైట్ ఆయిల్ 50 రూపాయలకు కొనుగోలు చేసి 80 రూపాయలకు విక్రయిస్తున్న కె.పెదపూడికి చెందిన మరో ముఠా, ఓఎన్జీసి వెల్ కు పైపులైను బిగించి దాని ద్వారా ప్లాస్టిక్ టిన్నులోకి వైట్ ఆయిల్ తీస్తున్న వైనం, ఉప్పలగుప్తం మండలం గోపవరంలో వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో నిందితులను గుర్తించిన ఎస్సై రాజేష్, నిందితులు 5 నెలలుగా నెలకు 3 సార్లు వైట్ ఆయిల్ చౌర్యం చేస్తున్నట్లు విచారణలో తేల్చిన పోలీసులు, చోరీ చేసే సమయంలో ఆయిల్ ప్రెజర్ కు నాబ్ ఊడిపోయి పెద్ద శబ్దం రావడంతో భయపడి పారిపోయినట్లు తెలిపిన నిందితులు, నిందితుల నుండి నెంబర్ ప్లేటులేని ద్విచక్ర వాహనం, 10 లీటర్ల ఎల్లైట్ ఆయిల్, ఆయిల్ చౌర్యానికి వినియోగించిన ప్లాస్టిక్ డబ్బాలు, పైపులు స్వాధీనం చేసుకున్న పోలీసులు. ఈ కేసులో ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసిన అమలాపురం రూరల్ ఇంచార్జి సిఐ పి.వీరబాబు, ఉప్పలగుప్తం ఎస్సై సిహెచ్.రాజేష్ మరియు సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ కృష్ణారావు..

# శెట్టిబలిజ కార్తీక వనసమరాధన విజయవంతం చేయండి

## ఆహ్వానం పలికిన మంత్రి సుభాష్, సంఘ నాయకులు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** శెట్టి బలిజ జాతి సమైక్యత నినాదంతో అమలాపురంలో ఆదివారం( 24-11-2024)న జరిగే శెట్టిబలిజ కార్తీక వన సమారాధన ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనంకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి సుభాష్, మరియు వారి తండ్రి వాసంశెట్టి సత్యం, ఇతర సంఘ నాయకులతో పరిశీలించారు. అనంతరం జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో సంఘ నాయకులతో కలిసి మంత్రి సుభాష్ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి శుభాష్ మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలో ఈ వన సమారాధన నిర్వహిస్తున్నామని, ఇదే మా ఆహ్వానంగా భావించి ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన శెట్టి బలిజ నాయకులు, ప్రజలు ఆత్మీయ సమ్మేళనంకు హాజరు కావాలని కోరారు. ఏడాదికి ఒకసారి నిర్వహించుకునే ఈ ఆత్మీయ సమ్మేళనానికి శెట్టిబలిజలు కుటుంబ సమేత సపరివారంగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. 2022 సంవత్సరంలో నిర్వహించిన వన సమారాధనకు 50 వేల మంది పైగా హాజరుకాగా, 2023 సంవత్సరంలో సుమారు లక్ష 20 వేల మంది హాజరయ్యారన్నారు. వీరిలో సుమారు 60 వేల మంది మహిళలు హాజరు కావడం విశేషం అన్నారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే ఈ కార్యక్రమానికి జాతి ప్రజలు హాజరై విజయవంతం చేయాలన్నారు. రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఈ ఆత్మీయ కలయిక సంఘ నాయకుల్లో, ప్రజల్లో ఐకమత్యం, స్నేహం, సాన్నిహిత్యం, ఆత్మవిశ్వాసం, మనో నిబ్బరంతో ముందుకు సాగేందుకు దోహద పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, శాంతియుతంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అలాగే బైకుల సైలెన్సర్లు తీసి వాహనాల నడపకూడదని మంత్రి సుభాష్ విజ్ఞప్తి చేశారు. తమ జాతి ఐక్యత చాటుకుంటూనే, ఇతర కులాలను గౌరవించడం మా కర్తవ్యం, బాధ్యత అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఈ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఇందుకు సహకరిస్తున్న పోలీసు అధికారులకు, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, సంఘ నాయకులు, మంత్రి సుభాస్ తండ్రి వాసంశెట్టి సత్యం, బీసీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పెచ్చెట్టి చంద్రమౌళి, వాసంశెట్టి చినబాబు, మట్టపర్తి నాగేంద్ర, కుడిపూడి త్రినాధ రావు, చొల్లంగి వెంకటరమణ, బొంతు గంగాధరం, గుత్తుల నాగేశ్వరరావు తదితర సంఘ నాయకులు పాల్గొని ఆహ్వానం పలికారు..

# ఉపాధ్యాయ శాసన మండలి పోలింగ్ శాంతియుతంగా సజావుగా జరగాలి

## జిల్లా రెవెన్యూ అధికారి వి.మదన్మోహన్రావు ఆదేశం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం నవంబర్ 23: డిసెంబర్ 5వ తేదీన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ శాసన మండలి పోలింగ్ ప్రక్రియ శాంతియుత వాతావరణం లో సజా వుగా నిర్వహించా లని జిల్లా రెవెన్యూ అధికారి వి మదన్మోహన్రావు ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు జిల్లాలో ఏర్పాటు చేసిన 22 పోలింగ్ కేంద్రాలకు నియమించిన ప్రిసైడింగ్ ఇతర ప్రిసై డింగ్, అధికారులతో మొదటి దఫా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదుగురు అభ్యర్థులు పోటీలో ఉన్నారని డిసెంబర్ ఐదో తేదీన పోలింగ్ డిసెంబర్ 9వ తేదీన కాకినాడ జేఎన్టీయూలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటర్ జాబితా మార్కుడ్ కాపీ ఒకటి, రెండు వర్కింగ్ కాపీలు జాబితాలు అన్ని ఒకే విధంగా ఉన్నవి మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి స్వీకరించా లన్నారు. మార్కుడు కాపీ ప్రిసైడింగ్ అధికారి వద్ద ఉంటుందని ఓటరు ధ్రువీకరణ నిమిత్తం ఓటర్ ఐడి తో పాటు మరో 10 కార్డులు ఒరిజినల్ వి చూపి గుర్తింపును ధ్రువీక రించుకోవాలన్నారు. తదుపరి ఇన్ డేలిబుల్ ఇంక్ మార్కింగ్ ఎడమ చేతి చూపుడు వేలు పై చర్మం నుండి గోరు వరకు గీత మాదిరి గా వేయాల న్నారు. రెండవ పోలింగ్ ఆఫీసర్ ఓ టర్ జాబితాలో స్త్రీలకు వేరుగాను పురు షులకు వేరుగాను మార్కింగ్ చేస్తూ బ్యాలెట్ పేపర్ కౌంటర్ సీల్ పై బ్యాలెట్ పేపర్ నెంబర్ వేసి ఓటర్ సంతకం తీసుకో వాలని సూచించారు. మూడవ పోలింగ్ అధికారి బ్యాలెట్ పేపర్ నిలువుగా అడ్డంగా మడత పెట్టి, ఓటు హక్కు నమోదు కొరకు వైలెట్ కలర్ పెన్ను ఇవ్వాలని, ఓటర్ ప్రాధాన్యత క్రమంలో ఓటింగ్ చేయాలని మొదటి ప్రాధా న్యత(1) ఇవ్వని పక్షంలో అతను ఓటు చెల్లదన్నారు. తదుపరి బ్యాలెట్ బాక్స్ లో బ్యాలెట్ పేపర్ వేసింది లేనిది పరిశీలించాలన్నారు. ప్రిసైడిం గ్ అధికారి మొత్తం పోలింగ్ కేంద్రం పర్యవేక్షిస్తూ క్రమ శిక్షణతో ఓటింగ్ ప్రక్రియ జరిగేలా మరియు ఓటింగ్ రహస్యానికి భంగం వాటిల్ల కుండా అప్రమత్తంగా వ్యవ హరించాలన్నారు. ప్రిసైడింగ్ అధికారి పోలింగ్కు ముందు ఓటింగ్ కంపార్ట్మెంటు 1o4 అధికారుల సిట్టింగు ఏర్పా టులు ప్రవేశ, బయటకు వెళ్ళు ద్వారాలు ఏర్పాటు, ఐదుగురు అభ్యర్థుల పేర్లు స్పష్టంగా ప్రదర్శించాలన్నారు సిబ్బంది అందరూ ముందు రోజు నేరుగా పోలింగ్ కేంద్రానికి చేరుకుని ఉద యాన్నే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పోలింగ్ ఏజెంట్లు ఉదయం ఏడున్నర గంటలకు పార%శీ% 10 మరియు పోటీలో అభ్యర్థులు సంత కాలతో పోలింగ్ ఏజెంట్గా గుర్తింపు కలిగిన అంగీకార పత్రాలుతో రావాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లు ఏజెంట్లు సంతకాలు, పిఓ సంతకాలతో సీల్లు, టాగులు పోలింగ్ ఏజెంట్లకు సమక్షంలో వేయాలన్నారు. అదేవిధంగా బ్యాలెట్ పేపర్లు సిద్ధం చేసుకోవాలని బ్యాలెట్ పత్రాల కౌంటింగ్ ఫైలు మరియు బ్యాలెట్ పేపర్ వెనుక తప్పనిసరిగా ప్రిసైడింగ్ అధికారి సంతకాలు డిస్టింగిస్ మార్క్ ఉండాలన్నారు. కౌంటర్ ఫైల్ పైన బ్యాలెట్ పేపర్ పైన ఒకే సీరియల్ నెంబర్లు ఉండా లన్నారు. భారత్ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుకరించాలని ఆయన స్పష్టం చేశారు. రిసోర్స్ పర్సన్ మరియు మండ పేట తహసిల్దార్ తేజేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం టెండర్ ఓట్లు ఛాలెంజ్ ఓట్లు ప్రక్రియ స్పష్టతతో చేపట్టాలని సూచించారు. ఏజెంట్లు ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్ అసలు



వ్యక్తి కాదని చాలెంజ్ చేసినట్లయితే ఆ ఓటర్ కు ఛాలెంజ్ ఓటుకు అను మతించాలని సూచించారు అదేవిధంగా పోలింగ్ కేంద్రానికి విచ్చేసిన ఓటర్ ఓటు అప్పటికే పోలైనట్లయితే అతనికి టెండర్ ఓటర్ కు అనుమతించాలని సూ చించారు. దివ్యాంగులు ఓటు వేయడానికి తోడుగా 18 సంవత్సరాలు నిండిన వారి డిక్లరేషన్ తీసుకుని అనుమ తించాలన్నారు చట్టబద్ధమైన కవర్లు చట్టబద్ధం కాని కవర్లు స్పష్టంగా నింపుతూ రిసెప్షన్ సెంటర్లో తప్పనిసరిగా జవా బుదారితనంతో సమర్పిం చాలన్నారు చట్టబద్ధమైన కవర్లు ఏడు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు పోలింగ్ కేంద్రం చుట్టుపక్కల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ప్రచార కార్యక్రమాలను అనుమతిం చరాదన్నారు మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో స్వీకరించిన 45 రకాల మెటీరియల్ ను సజావుగా నింపుతూ మరల రిసెప్షన్ సెంటర్లో సమర్పించాలన్నా రు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలని సూచిం చారు. పోలింగ్ కేంద్రం వద్ద సాయంత్రం నాలుగు గంటలకు క్యూలైన్లో ఉన్న ఆఖరి ఓటరుకు ఒకటో నెంబర్ క్యూపన్ జారీ చేస్తూ వారందరి చేత ఓటింగ్ చేయించి తదుపరి బ్యాలెట్ బాక్స్ కు షీల్డ్ ట్యాగులు వేయాలన్నారు పిఓ డైరీ డిక్లరేషన్ బ్యాలెట్ అకౌంటు చట్టబద్ధంగాని కవర్లు మిసిలినియస్ కవర్లు తదితర ప్రక్రియలు మార్గదర్శకాలు అనుగుణంగా చేపట్టాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు డాక్టర్ వి శివశంకర్ ప్రసాద్ వివిధ శాఖలకు చెంది పోలింగ్ అధికారులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణమే లక్ష్యం

## - బడ్జెట్ ఎమ్మెల్యే సత్యానందరావు - పేదలకు అందుబాటులోకి ఇసుక

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** పేదలకు అందుబాటులో ఇసుకను తీసుకువస్తున్నామని అదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రావతి కాపు కల్యాణ మండపంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ లో విద్యకు,వైద్యానికి పెద్ద పీట వేశారని,ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ (నిషేధ)చట్టం 2024 తీకురావడం ద్వారా భూముల రక్షణకు పటిష్టత ఏర్పడుతుందని తెలిపారు. శాసన సభలో ఆర్థిక కమిటీలు వేసుకోవడం జరిగిందని, కర్నూలులో హైకోర్టు బెంచ్ తీర్మానం చేశామని చెప్పారు. అందమైన ఆంధ్రపదేశ్ లక్ష్యంగా టూరిజం పాలసీని కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిందని 2024 - 29 టూరిజం పాలసీ ప్రవేశపెట్టిందన్నారు. కేరళ తరహాలో కోనసీమలో టూరిజం అభివృద్ధి చేస్తామని,పీ పీ పీ మోడల్లో 25 వేల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యమని,పర్యాటకం ద్వారా 20% ఉపాధి కల్పన జరుగుతుందని తెలిపారు. పర్యాటక రంగానికి ఇండస్ట్రీ హెూదా కల్పించారని,ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా టూరిజం రంగం అభివృద్ధి చెందుతుందని కోనసీమను ఎకో,టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందని అన్నారు.

**నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన అజెండాగా పని చేస్తా**

కొత్తపేట నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం కోసం వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా పని చేస్తా కోనసీమకు సాగునీరు, తాగునీరు అందించే లొల్ల లాకులు ఆధునీకరణ చేపట్టాలని రూ. 77 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వానికి నివేదించడం జరిగింది అసెంబ్లీలో ఈ



విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. కొత్తపేట నియోజకవర్గాన్ని టూరిజం అభివృద్ధిలో భాగం చేయాలని కోరడం జరిగింది. అందులో భాగంగా పిచ్చుకలంకతో పాటు వాడపల్లి, ర్యాలీ తదితర పుణ్యక్షేత్రాలు అభివృద్ధితో పాటు పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది. గోదావరి వరదల నుండి రక్షణ కోసం లంక గ్రామాల్లో గ్రోయన్స్ నిర్మించాలని అసెంబ్లీలో ప్రభుత్వానికి నివేదించడం జరిగింది. నియోజకవర్గంలో రహదారులు, డ్రైన్లు అభివృద్ధి కోసం వివిధ ప్రణాళికలను ప్రభుత్వానికి అందించి ఆ దిశగా నిధులను కేటాయించేలా ఒత్తిడి చేయడం జరుగుతుంది. వైద్య ఖర్చులు ముఖ్యంగా శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి సీఎంఆర్ (ముఖ్యమంత్రి సహాయనిధి) ద్వారా సాయం అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,ధరణాల రామకృష్ణ,ముత్యాల బాబ్జి, చింతం కృష్ణ మూర్తి, యల్లమెల్లి జగన్మోహన్, బూసి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ, వక్కపట్ల లక్ష్మణరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి, కొత్త ప్రాజెక్టుల కోసం పార్లమెంట్లో గళం వినిపిస్తా..

### కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడసిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా అభివృద్ధితో పాటు రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు, కొత్త ప్రాజెక్టుల కోసం పార్లమెంట్లో గళం వినిపిస్తానని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈనెల 25 నుండి డిసెంబర్ 20 వరకు జరగనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఢిల్లీకి పయనమయ్యారు. అంతకుముందు శుక్రవారం మంగళగిరిలో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని పార్లమెంట్లో జనసేన పార్టీ అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ శీతాకాల సమావేశాల్లో కూటమి ఎంపీలు రాష్ట్ర అభివృద్ధికి కలిసికట్టుగా పోరాడుతామన్నారు. ముఖ్యంగా కాకినాడ జిల్లా అభివృద్ధి కోసం కొత్త ప్రాజెక్టులు మంజూరు తోపాటు,పెండింగ్ ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేసేలా కేంద్ర సహకారం కోరతానని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పార్లమెంటు సమావేశాల్లో వైసిపి ఎంపీలు రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి తమ అధినేత కోసం మాత్రమే పోరాడారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఎంపీలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు.



## ఘనంగా సత్యసాయి 99వ జయంతి వేడుకలు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం భగవాన్ సత్యసాయి బాబా 99వ జయంతి వేడుకలను అమలాపురం మొబార్లీపేట లో విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ కె.ఎస్.ఎన్ రావు స్వగృహంలో ఘనంగా నిర్వహించారు ఈరోజు ఉదయగం.5లకు సుప్రభాతం అనంతరం సత్యసాయి సనాతన ధర్మాలు, ప్రేమతత్వం, ఆధ్యాత్మికత, మానవతా విలువలను తెలియజేస్తూ చేపట్టిన సేవాకార్యక్రమాలతో భగవత్స్వరూపుడిగా పూజలందుకుంటున్నారన్నారు. అనంతరం సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు లంచ్ బాక్సు మిఠాయిలు పంపిణీ చేసారు.



## అక్షయ ఆర్థిక సహకారం

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** స్తానిక రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామానికి చెందిన సాన బోయిన సాయిబాబా అను అతను ఉపాధి కోసం దుబాయ్ వెళ్లడం జరిగింది పనిచేస్తున్న టైంలో మెడ మీద ఇటక పడి మెడ నరాలు నలిగి ఆపరేషన్ జరిగింది 15 లక్షల వరకు ఖర్చు అయింది వాళ్ల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కారణంగా అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి 10000. రూపాయలు సంస్థ సభ్యులు మిరియాల సుబ్బరాజు 500 రూపాయలు మొత్తం 10,500 . రూపాయలు పొడగట్లపల్లి వెళ్లి అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది సంస్థ సభ్యులందరికీ సంస్థ తరుపున ధన్య వాదములు తెలియజేశారు.





ఆదివారం 24/నవంబర్/2024
www.viswamvoice.com
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## ఘనంగా కార్తీక వనసమారాధన



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ. వెంకటాయిపాలెంలో పిల్లి అప్పారావు కల్యాణ మండపంలో శెట్టి బలిజ కార్తీక వనసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యమానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్ర బోస్, చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ, రెడ్డి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ శెట్టిబలిజ వర్గంలో వున్నా పలు సమస్యలపై చర్చించి పరిష్కారం అయ్యేలా కృషి చేయాలనీ, అందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వాళ్ళుకు విందు ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం శెట్టిబలిజ సోదరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుని కుటుంబానికి న్యాయం చేయండి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం రూరల్ స్టేషన్ దగ్గర దివ్యాంగుల సంఘం ఆందోళన,చేపట్టారు గురువారం మధ్యాహ్నం బండారులంకలో జరిగిన ఆర్టీసీ బస్సు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దివ్యాంగుడు జిత్తుగా శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదు కోవాలని రూరల్ స్టేషన్ దగ్గర దివ్యాంగుల సంఘం ఆందోళన చేపట్టింది.

# రాజారత్న మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో నేషనల్ 63 ఫార్మసీ వీక్ వేడుకలు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం మండలం అంబికా పల్లి అగ్రహారం గ్రామంలో వున్న రాజారత్న కాకినాడ ఇన్స్టిట్యూట్ టెక్నాలజీ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో 63వ నేషనల్ ఫార్మసీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రామచంద్రపురం పట్టణంలో ర్యాలి నిర్వహించడం జరిగింది. అనంతరం మెయిన్ రోడ్ లో వున్న అంబేద్కర్ విగ్రహం సెంటర్ లో మెడికల్ విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి థింక్ హెల్త్,

### థింక్ హెల్త్,థింక్ ఫార్మసీ నినాదం

థింక్ ఫార్మసీ అని నినాదాలు చేశారు. అలానే విద్యార్థుల అందరూ కలిసి ప్రజా ఆరోగ్యం పట్ల అవగాహన పెంపోందించే విధంగా కళా ప్రదర్శన చేశారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రజలు పని ఒత్తిడి మరియు కుటంబ పోషణ అవసరాలు కోసం బిజీ బిజీగా వుంటున్నారని, కనీసం తినడానికి కుడా టైమ్ లేకుండా పాయిందని,అందుకే ఎక్కడ చూసినా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఉన్నాయని, సులువుగా ఫుడ్ దొరకడం వలన ప్రజలు అలాంటి ఆహారం తిని అనారోగ్యం పలువుతున్నారని అన్నారు.అందుకే రాజారత్న కాలేజీ ఆధ్వర్యంలో ప్రజా ఆరోగ్యంపై ద్రుష్టి సారించే విధంగా మెడికల్ విద్యార్థులతో 63వ నేషనల్ ఫార్మసీ వీక్ సందర్బంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. మెడికల్ విద్యార్థుల మాట్లాడుతూ ఎంతో మంది ఫాస్ట్ ఫుడ్ తినడానికే మక్కువ చూపుతున్నారని అలా తినడం వలన హెల్త్ సమస్యలు వలన అనేకమంది హాస్పిటల్‌కి




తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తినేటపుడు టెస్ట్‌గా వున్నా తరువాత హెల్త్ పరంగా చాలా ఇబ్బందులు వస్తాయన్నారు.అందుకే కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రజా ఆరోగ్య దృష్ట్యా ప్రజలలో చైతన్యం కలిపించే విధంగా ఈ రోజు 63వ నేషనల్ ఫార్మసీ వేడుకలు సందర్బంగా ఇలాంటి కార్యక్రమం చేస్తున్నందుకు చాలా సంతోషకరంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థుల పాల్గొన్నారు.



### ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న

# ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షుడు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అరిగెల బలరామ మూర్తి సాహితీ కళాపీఠం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించే ఉత్తమ సేవా పురస్కారం కు ఈ సంవత్సరం ఆజాద్ పౌండేషన్ అధ్యక్షుడు యల్లమిల్లి నాగ సుధా కొండలరావు ఉత్తమ సేవా పురస్కారం అందచెయ్యడం జరిగింది.

ఈ పురస్కారాన్ని స్పెషల్ ప్రోటక్షన్ పోర్స్ ఎస్.పి. కె.ఎస్.రావు మరియు ప్రముఖ కవి కత్తిమండ ప్రతాప్, అరిగెల బలరామ మూర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షులు రవణం వేణు గోపాలరావు చెతుల మీదుగా అంబాజీపేట అరిగెల బలరామ మూర్తి కళాపీఠంలో సత్కారం చేసి అందచేశారు. ఆజాద్ పౌండేషన్ ద్వారా అందిస్తున్న సేవా కార్యక్రమాలు ను గుర్తించి ఈ ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేసినట్లుగా అరిగెల బలరామ మూర్తి తెలిపారు.

### నూతనంగా ఏర్పడిన రెవెన్యూ డివిజన్లలో

## ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు చేపట్టాలి

**తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** గత వైఎస్ఆర్‌సిపీ ప్రభుత్వం 2022 వ.సం.జిల్లాల. పునర్వ్యవస్థీకరణ లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 13 జిల్లాలను 26 జిల్లాలుగా మరియు 76 రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసింది.డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విషయానికి వస్తే 7 నియోజకవర్గాలను కలిపి అనగా అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం, రాజోలు, పి . గన్నవరం, ముమ్మిడివరం,మండపేట నియోజక వర్గాలను ఒక జిల్లాగా 3 రెవెన్యూ డివిజన్లు అనగా అమలాపురం, కొత్తపేట, రామచంద్రపురం రెవెన్యూ డివిజన్లుగా ఏర్పడ్డాయి. విభజించు పాలించు అనే చందంగా నూతనంగా ఏర్పడిన రెవెన్యూ డివిజన్లలో ఏర్పాటు కాబడిన ఆర్‌డిఓ, డిఎస్‌పి కార్యాలయాల నిర్మాణాలు మాత్రం గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం చేపట్టలేకపోయింది. కొన్ని ప్రభుత్వ భవనాలు పేర్లు మార్పుతో కొన్ని కార్యాలయాలను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది కానీ నిర్మాణాలపై మాత్రంపై దృష్టి పెట్టలేదు. కనీసం కార్యాలయాల నిర్మాణానికి కావలిసిన స్థల సేకరణ అయినా జరిగిందో లేదో అర్థం కాని పరిస్థితి. కొత్తపేట రెవెన్యూ డివిజన్ విషయానికి వస్తే నేటి వరకు కూడా ఆర్ డి ఓ, డి ఎస్ పి కార్యాలయా లు అద్దె భవనాల్లో దర్శనం ఇస్తున్నాయి. మిగితా రెవెన్యూ డివిజన్లలో కూడా అదే పరిస్థితి, ఆ అద్దె భవనాలుకు గత ప్రభుత్వం అద్దె కూడా చెల్లించ లేదని వినికిడి. ప్రస్తుత కూటమి ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన రెవెన్యూ డివిజన్లో అద్దె భవనాల్లో ఉన్న ఆర్డీఓ, డిఎస్పీ, కార్యాలయాలు మరియు మరికొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు స్థల సేకరణ చేపట్టి శాశ్వత భవన నిర్మాణాలు చేపట్టాలని కొత్తపేట నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బొక్కా ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### మహారాష్ట్రలో ఎన్డీఏ విజయంపై హర్షం వ్యక్తం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ళ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మహారాష్ట్రలో ఎన్డీఏ కూటమి విజయం పై హర్షం వ్యక్తం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు మహారాష్ట్ర ఎన్డీఏ కూటమిలో 231 సీట్లు కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు అలాగే రానున్న రోజుల్లో దేశంలో ప్రతి రాష్ట్రంలో కూడా బిజెపి అధికారంలోకి వస్తుందని ఆయన తెలియజేశారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోక వెంకట సుబ్బారావు బిజెపి నాయకుల అడపా శ్రీను వెంపరాల భాస్కర్ శాస్త్రి కొండేటి ఈశ్వర్ గౌడ్ అరిగెల తేజ వెంకటేష్ హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు

### వేగుళ్ల నియామకం పట్ల

## ముస్లిం సోదరులు హర్షం

**ముస్లింల ఆధ్వర్యంలో అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ కు సత్కారం**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట పట్టణం లోని జామియా మస్జిద్, గాంధీ నగర్ లోని ఆల్ అమీనా మస్జిద్, సైదల్లి పేట లోని హజరత్ హంజా మస్జిద్, విజయలక్ష్మి నగర్ లోని ఆల్ అక్సా మస్జిద్ లకు చెందిన ముస్లిం లు రాష్ట్ర అంచనా కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ను మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. అంచనా కమిటీ చైర్మన్‌గా నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయా మసీద్ నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర టిడిపి మైనార్టీ సెల్ కార్యదర్శి సల్మాన్ హుస్సేన్ మాట్లాడుతూ ఎంతో మేధా సంపత్తి కలిగిన వేగుళ్ల కు ఈ పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్ బాబు లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.నియోజక వర్గ ముస్లిం లు తరపున వేగుళ్ల కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండపేట హనఫీ అహలే సున్నత వల్ జామియా మస్జిద్ అధ్యక్షులు ఎండి అతవూరు రెహమాన్( అల్తాఫ్), ఎండి కరీం ఖదరి, మెకానిక్ కరీం, అమీనా మస్జిద్ ప్రెసిడెంట్ ఫరూఖ్, ఎండి జైనులబ్దిన్, హంజా మస్జిద్ అధ్యక్షులు అర్షీ, అక్సా మజీద్ అధ్యక్షులు షేక్ బదుల్లా, షేక్ మౌలాలి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ మౌలానా, జిల్లా నూర్ బాషా సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ ఇబ్రాహీం తదితరులు పాల్గొన్నారు.

### కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు

## ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** రోడ్డు ఆక్సిడెంట్‌లు తగ్గించాలనే ఉద్దేశంతో కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వుల మేరకు మరియు కాకినాడ డి.ఎస్.పి రఘువీర్ విష్ణు పర్యవేక్షణ లో, కాకినాడ ట్రాఫిక్ 1వ & 2వ ఇన్స్పెక్టర్లు యన్ రమేష్, డి రామారావు మరియు ట్రాఫిక్ ఎస్ఐ వెంకటరత్నం తో కాకినాడ సాంబమూర్తి నగర్ లో ఉన్న శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు, ట్రాఫిక్ రూల్స్ & రెగ్యులేషన్ పైన, హెల్మెట్ వాడకం పైన మరియు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు . ప్రస్తుతం జరుగుతున్నా సైబర్ నేరాలు మరియు 1930 కాల్స్” యొక్క ఉపయోగాలు గురించి ( ఆన్ లైన్ మోసాలు, పేక్ లోన్ మోసాలు, ఆన్లైన్ లో జాబ్స్ /వర్క్స్, డిజిటల్ అరెస్ట్) మరియు “112 కాల్” యొక్క ఉపయోగాలు గురించి అవగాహనను వీడియో రూపము లో విద్యార్థిని, విద్యార్థులులకు అవగాహన కల్పించారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహనలో భాగంగా.

1) మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయమై తమ కుటుంబ సభ్యులకు మరియు తల్లి తండ్రులకు తెలియజేయాలనీ,

2) ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరుగు ప్రమాదములు గురించి,

3) జీబ్రా లైన్స్ లేని ప్రదేశములలో రోడ్డు ను ఏవిధంగా దాటాలి, ట్రాఫిక్ సిగ్నల్స్ వలన ఉపయోగములు

4) వాహనములను అతి వేగముగా నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి, అవగాహనను వీడియో రూపములో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాకినాడ ట్రాఫిక్ ఒకటవ రెండవ సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# సురక్షితంగా రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కువైట్ నుండి స్వదేశానికి తిరిగి వచ్చిన గారా కుమారి

**గండేపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** బతుకు తెరువు కోసం కువైట్ వెళ్లి అక్కడ చిత్రహింసలకు గురైన గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామానికి చెందిన మహిళ గారా కుమారి రాష్ట్ర ప్రభుత్వ చొరవతో శుక్రవారం సురక్షితంగా తిరిగి స్వదేశానికి వచ్చింది. భర్త చనిపోయి, ఇళ్లు గడవడం కష్టమైన పరిస్థితుల్లో తన ముగ్గురు పిల్లల పోషణ, భవిష్యత్తు కోసం ఈమె పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన ఏజెంట్ యం.సుధాకర్ ద్వారా గత మే నెల 1వ తేదీన ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లింది. కువైట్ దేశంలో 30 వేల జీతంతో ఇంటి పనులు చేసేందుకు ఉద్యోగంలో చేరింది. అయితే తాను పనిచేసే యజమాని తీవ్ర ఇబ్బందులకు, చిత్రహింసకు గురిచేయడంతో నరక యాతనకు లోనైంది. ఉపాధి కోసం వెళ్లి విదేశాలలో నానా యాతనలు పడుతున్న వారిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదుకుంటున్న విషయాన్ని తెలుసుని, దేశం కాని దేశంలో తాను పడుతున్న అవస్థలను వీడియోగా చిత్రీకరించి, తన సోదరుడు కర్రిపోతు సూర్యచంద్ర ద్వారా వారికి పంపింది. హృదయ విదారకమైన ఆమె దీన పరిస్థితికి చలించిన మంత్రులు ఇరువురు కువైట్ లోని భారత రాయభార కార్యాలయంతో చర్చించి ఆమె తిరిగి స్వదేశానికి వచ్చేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసారు. ఇరువురి చొరవతో గారా కుమారి కువైట్ నుండి విమానంలో హైదరాబాదు చేరుకుని, శుక్రవారం రాత్రికి తన సొంతూరు యల్లమిల్లిలోని తన ఇంటికి చేరుకుంది. ఆమె రాక తో ఎదురు చూస్తున్న పిల్లలు, కుటుంబ సభ్యులు పొందిన ఆనందానికి అవధులు లేవు. కష్టాల చీకటిలో కొట్టాడుతున్న తమ కుటుంబానికి కొండంత అండగా నిలచి ఆదుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌లకు గారా కుమారి, ఆమె కుటుంబ సభ్యులు చేతులెత్తి నమస్కరిస్తూ వారికి





సదా రుణపడి ఉంటామని తెలియజేశారు. అలాగే తాను తిరిగి స్వదేశానికి రావడానికి ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలికి, జిల్లాయంత్రాంగానికి గారా కుమారి ధన్యవాదాలు తెలియజేసింది.

## విజయ భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా
# స్కూల్ పిల్లలకు ప్లేట్లు, గ్లాస్‌లు పంపిణి



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** రంపచోడవరం నియోజకవర్గ తెలుగు యువత మన్యశ్రీ మఠం విజయభాస్కర్ జన్మదిన సందర్భంగా చింతూరు మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నారెడ్డి ఆధ్వర్యంలో చింతూరు శబరి ఒడ్డు ఎంపీపీ స్కూల్ నందు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వించడం జరగింది. ఈ సందర్భంగా స్కూల్ పిల్లలకు స్విట్స్, బిస్కెట్లు పంచిపెట్టాడం తో పాటు మధ్యాహ్నం భోజనం తినుటకు పిల్లలకు స్టీల్ ప్లేట్‌లు, గ్లాస్‌లు పంచిపెట్టిడం జరగింది. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఆసిఫ్, సురేష్ చౌదరి, శ్రీరామ్ రెడ్డి,కట్ట శంకర్, శ్యామల వినోద్, రవికుమార్, మని, శేఖర్ స్వరూప, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## జీడిపిక్కల ఫ్యాక్టరీని తెరిపించాలి: సిఐటియు

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈనెల 16వ తేదీన అర్ధాంతరంగా మూసివేసిన ఏలేశ్వరం మండలం చిన్నింపేట జీడి పిక్కల ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని సిఐటియు మండల కార్యదర్శి రంగల ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మూతపడ్డ ఫ్యాక్టరీ ఎదుట గత 8 రోజులుగా ధర్నాలు నిర్వహిస్తున్న కార్మికులను కలిసి ఈశ్వరరావు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు అనిశెట్టి వీరబాబు, వి.రాజేష్, గంగరాజు, చక్రధర్, దుర్గాప్రసాద్, వి.వీరబాబు, ఎస్ జయలక్ష్మి, వై శివవరలక్ష్మి, కె.కృష్ణవేణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్మికులు ఉన్నారు.





## ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపు

### 26న రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా విజయవంతం చేయండి



**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా,కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఈనెల 26న రంపచోడవరం సబ్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టే ఆందోళనను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు జి బేబీరాణి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు,ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు.శుక్రవారంవారం స్థానిక తాపీ మేస్త్రి సమావేశ భవనంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నిరసనపై సమీక్ష, గ్రామీణ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలపై చర్చించారు.నిరసనలో రైతులు,కార్మికులు, కూలీలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బేబీరాణి కోరారు. పార్లమెంట్ సాక్షిగా దేశ ప్రధాని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని,44 కార్మిక చట్టాలను రద్దుచేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్సును వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సమావేశంలో అంగన్వాడి,ఆశ,గిరిజన సంఘం సిఐటియు, డివైఎఫ్ఐ ఇతర ప్రజా సంఘాల నాయకులు.టి శ్రీను,కె జగన్నాథం,ఎం రమేష్,కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి, సత్యవతి,వీరలక్ష్మి, సూర్యకుమారి,లక్ష్మి శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రా భద్రాద్రి క్షేత్రానికి డిసెంబర్ 12న చిన్న జీయర్ స్వామి రాకతో భారీ ఏర్పాట్లు

### ఈ నెల 25న జరిగే లక్ష దిపోత్సవానికి అందరూ ఆహ్వానితులే

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో జాతీయ రహదారిని ఆనుకొని నరేంద్ర గిరి కొండపై నిర్మాణంలో ఉన్న ఆంధ్రా భద్రాద్రి క్షేత్రానికి డిసెంబర్ 12న సీతా నగరం ఆశ్రమాధిపతి చిన్న జీయర్ స్వామి వస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.ముందుగా కమిటీ సభ్యులు మెట్ల నిర్మాణపు పనులను,చిన జీయర్ స్వామి రాకతో స్వాగత





ఏర్పాట్లకి సంబంధించిన పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులైన తేజో మూర్తుల సుబ్రహ్మణ్య శర్మ,చాట్ల పుష్పారెడ్డి,పత్రి రమణ మాట్లాడుతూ డిసెంబర్ 12న చిన్న జీయర్ స్వామి ప్రముఖ వ్యాపారవేత్త అనంతపల్లి శ్రీనివాస్ ఇంటి వద్ద నుండి బయలుదేరి ఆంధ్ర భద్రాద్రి క్షేత్రానికి చేరుకుని ఉదయం 8 గంటల నుండి శ్రీరామ పాదుకుల పట్టాభిషేక పూజ ఆయన ఆధ్వర్యంలో జరిపిస్తారని,ఈ మహా యజ్ఞంలో శ్రీరామ పాదుకలు కోసం 250 రూపాయలు చెల్లించి కమిటీ వారు సమకూర్చిన పూజా ద్రవ్యాలతో పూజలో పాల్గొనవచ్చని తెలియజేశారు.ఈనెల 25న మంగళవారం నాడు ఆంధ్రా భద్రాద్రి క్షేత్రం త్వరగా పూర్తవ్వాలనే సంకల్పంతో తలపెట్టిన లక్ష దీపోత్సవంలో భక్తులు యావన్మంది పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అనంతపల్లి శ్రీనివాస్,గోగుల బుజ్జి,నేతి శ్రీనివాసరావు,మదినే నూకరాజు,కొల్లా రాంబాబు,నాగ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేట శ్రీ మందేశ్వర శనీశ్వర స్వామి వారి ఆదాయ వివరాలు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషేక ములు ద్వారా రూ.1,44,640/-లు మరియు అన్న ప్రసాదం విరాళాలుగా రూ.38374 /-లు మొత్తం వెరసి రూ.1,82,974/- ఆదాయం వచ్చింది అని నల్లం సూర్య చక్రధరరావు, ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.




## 121 వారం
## సాయిప్రియ సేవా సమితి అన్నదానం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ ట్రేడర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 121 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11 గంటల నుంచి 2 గంటల మధ్య మొత్తం 740 మందికి అన్నదానం చేసారు. దీంతో అన్న దానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రంలో ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, దుర్గాడకు చెందిన తోగర స్వామి, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను జ్యోతుల శ్రీనివా సు అభినందించారు. ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అను గుణంగా అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి ప్రధాన కార్యాలయం శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చింది.

## రేషన్ కార్డు లేని వారికి కూటమి ప్రభుత్వం తీపి కబురు

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** రేషన్ కార్డు లేని పేదలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందించింది. వీరందరికీ కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు తీసుకుంటోంది. డిసెంబరు 2 నుంచి 28వ తేదీ వరకూ దరఖాస్తులు స్వీకరించాలని నిర్ణయించింది. అన్ని ప్రభుత్వ పథకాలు అందాలంటే కీలకమైన రేషన్ కార్డు కోసం ఉమ్మడి జిల్లాలో వేలాది మంది ఎదురు చూస్తున్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్నా.. వైకాపా ప్రభుత్వం మంజూరు చేయకుండా రిక్తహస్తం చూపింది. ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి మార్చి వరకూ చేసుకున్న దరఖాస్తులను కూడా పరిగణనలోనికి తీసుకోవాలని నిర్ణయించారు. అన్నింటినీ పరిశీలించి అర్హులకు సంక్రాంతి కానుకగా అందిస్తారు.

**మారనున్న డిజైన్లు...**



ప్రస్తుతం ఉన్న రేషన్కార్డుల స్థానంలో కొత్తవి పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు డిజైన్లను ఎంపిక చేసే కసరత్తు చేపడుతోంది. ఇది పూర్తయ్యాక కార్డులన్నీ ముద్రించి పంపిణీ చేయనున్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలందరూ కూడా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము.

## సిఐటియు ఆధ్వర్యంలో వాలంటీర్ల డిమాండ్లు నెరవేర్చాలని ర్యాలీ



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఎన్నికల సమయంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ వాలంటీర్ వ్యవస్థ గురించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు . గ్రామ, వార్డు వాలంటీర్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, 10 వేల వేతనహామీ నెరవేర్చాలని, జాబ్ చార్జ్ ప్రకటించాలని బలవంతంగా రాజీనామా చేయించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లకు రాజకీయరంగు పూయకండని,ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వ ఆదేశాలు మేరకే తాము విధులు నిర్వహిస్తామని తమ విషయంలో మానవతా దృక్పథంతో ఆలోచించండి అంటూ వాలంటీర్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని వేడుకున్నారు. చింతూరు డివిజన్ కేంద్రం నుండి ఐటిడిఎ వరకు నినాదలు చేసుకుంటూ ర్యాలీగా వెళ్లిన వాలంటీర్లు చింతూరు ఐటిడిఎ వద్ద తమ డిమాండ్ లు నెరవేర్చాలని ఆందోళన చేశారు .అనంతరం చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారికి వినతి ప్రతం సమర్పించారు.

## సాయిప్రియ సేవా సమితి
## ద్వితీయ కార్తీక వన సమారాధన



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం చేబ్రోలు కేంద్రంగా పిఠాపురం, ప్రత్తిపాడు, తుని నియోజకవర్గాల్లో వివిధ సామూహిక ప్రజల సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోన్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను కూడా ప్రోత్సాహిస్తోంది. ఇందులో భాగంగానే భారతీయ హిందూ సంస్కృతి సంప్రదాయ కార్తీక మాస వన సమారాధన, సహపంక్తి భోజన సంప్రదాయాలను ప్రోత్సాహిస్తోంది. ఈ కోవలో పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు విజయదుర్గ అమ్మ ఆలయం నుండి శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానానికి పాదయాత్రగా విచ్చేస్తున్న భక్తులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అభిమానులకు అన్నవరంలో మధ్యాహ్నం కార్తీక వన భోజన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఇలాగే నిర్వహించారు. అలాగే రెండో సంవత్సరం కూడా నేటి ఆదివారం ఉదయం 11 గంటలకు అన్నవరం జాతీయ రహదారి బైపాస్ రోడ్డు నుండి అన్నవరం గ్రామంలోకి వెళ్ళే మూడు రోడ్ల కూడలిలోని తోటలో నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ముందుగా నిర్దేశించిన ఆత్మీయులు అందరికీ సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ఛైర్మన్ జ్యోతుల శ్రీనివాసు, గంగాభవాని సాదర స్వాగతం పలికారు.

## ఇటీవల ఇల్లు అగ్నికి ఆహుతి అయ్యి
## సర్వం కోల్పోయిన కుటుంబానికి వైసిపి వితరణ

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం, చూచిరేవుల గూడెం గ్రామానికి చెందిన తెల్లం ముత్తయ్య ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల పూర్తిగా దగ్ధమైంది సర్వం కోల్పోయి నిరాశరులై కట్టు బట్టలతో బయటకు వచ్చిన కుటుంబానికి వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో వితరణ అందజేశారు 13, 500 నగదు బియ్యం పప్పు నిత్యసర్ వస్తువులు బట్టలు దుప్పట్లు పంపిణీ చేశాణరు ఈ సందర్భంగా తెల్లం ముత్తయ్య కుటుంబానికి వైసీపీ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు బాధిత కుటుంబానికి ఎమ్మెల్సీ అనంత బాబు 10 వేల రూపాయలు వైసిపి కూనవరం మండల పార్టీ ఆధ్వర్యంలో అందజేశారు స్థానిక నాయకులు అరవ వెంకట రామారావు 2000 రూపాయలు, దీకొండ గంగాధర్ 500 రూపాయలు, పునుగుపాటి భరతమూర్తి 500 రూపాయలు, నందికొండ నరసింహారావు 500



రూపాయలు, కొమ్మని వీర్రాజు, సునీత బియ్యం పప్పు బట్టలు అందజేశారు ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు ఆవుల మరియ దాసు, ఎంపీపీ పాయం రంగమ్మ, జడ్పిటిసి గుజ్జ విజయ, గుజ్జ బాబు, స్థానిక సర్పంచ్ తెల్లం నిరోషా, కొమ్మాని మోహన్‌రావు, ఎలిపే రమేష్, బత్తుల వెంకటేష్, నోముల సత్యనారాయణ, సత్తిపండు, చిలకం లక్ష్మణరావు, మస్కూరి వెంకటాద్రి, ఆవుల మల్లికార్జునరావు, నవీన్, కట్టిపోయిన వెంకన్న, మంద వెంకన్న,మంద నరసింహారావు, గాజుల రమేష్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** క్షేత్రస్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో డిఆర్ఒ జె.వెంకటరావుతో కలిసి డివిజన్ స్థాయి అధికారులు, తహశీల్దార్లు, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. భూసేకరణ పనులు, పిజిఆర్ఎస్ అర్జీలు, నగర వనం, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులకు స్థలం గుర్తింపు, రీ సర్వే గ్రామసభల నిర్వహణ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ వంటి అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణ పనులకు సంబంధించి ఆటంకం లేకుండా వేమగిరి, తీపర్రు దగ్గర రెండు ఇసుక రీచ్చులను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కాకినాడ రూరల్, పెద్దాపురం, గొల్లప్రోలు మూడు ప్రాంతాల్లో ఇసుక స్టాక్ పాయింట్ల నిర్వహణకు అవసరమైన ఏజెన్సీలను ఇప్పటికే గుర్తించడం జరిగిందని, త్వరలో ఇసుక స్టాక్ పాయింట్లు నుంచి కూడా ఇసుక బుక్ చేసుకోవచ్చునని అన్నారు.

## అగ్నికి ఆహుతి కుటుంబానికి ఇంటి నిర్మాణ సామగ్రి అందించిన జమాల్ ఖాన్

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని చూచి రేవుల గూడెం (భీమవరం) గ్రామానికి చెందిన తెల్ల ముత్తయ్య వారి ఇల్లు బుధవారం సుమారు రాత్రి 11 గంటల సమయంలో పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది వారు కట్టుబట్టలతో బయటికి రావడం జరిగింది ఈ విషయం టిడిపి నాయకులు అందరికీ ఆపద్బాంధవుడు అయినా ఆయుర్వేద డాక్టర్ జమాల్ ఖాన్ గారికి సమాచారం అందించడంతో వారు వెంటనే వారి సిబ్బందిని పంపించి వారికి ఏమి సామగ్రి కావాలో తెలుసుకొని అన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు ఈరోజు జె కే ట్రస్ట్ ద్వారా ఆ కుటుంబానికి సుమారు 30 వేల రూపాయలు విలువచేసే సిమెంట్ రేకులు ఇనుప గొట్టాలు




వారి చేతుల మీదగా అగ్ని బాధితులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు గడిసుల ప్రేమ్చంద్, సీనియర్ నాయకులు అయినబోయిన నాగరాజు, బోడ వెంకటేశ్వర్లు, కారం సర్వేశ్వరరావు ట్రస్ట్ సభ్యులు సూఫీ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## కబ్జాదారుల బారి నుండి కాపాడండి: నక్కా చిట్టిబాబు

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నగరంలో స్థానిక 37 డివిజన్, పాత బస్టాండ్‌కు సంభందించిన స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని,నిజమైన హక్కుదారులకు ఆ స్థలాన్ని స్వాధీనం చేయాలని



జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ మెంబర్ నక్క చిట్టిబాబు కోరారు. పాత బస్టాండ్ వద్ద ఆక్రమణకు గురైన బస్టాండ్ స్థలాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 210 గజాల స్థలాన్ని 2006లో పంతాడి సత్యవతి నుండి గంధం ఈశ్వరి, నక్క చిట్టిబాబు, కుంచె శ్రీహరి, చుక్కా రామ సరస్వతిలు కొనుగోలు చేయడం జరిగిందని, అయితే తాము కొనుగోలు చేసినప్పుడు ఆ స్థలం నగరపాలక సంస్థకు చెందకపోతే తమకు చెందేలా పక్కగా డాక్యుమెంట్లు రిజిస్టర్ అవ్వడం జరిగిందన్నారు. అయితే ఆ స్థలాన్ని కొంతమంది దొంగ డాక్యు మెంట్లు సృష్టించి కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నించడం జరుగుతుందని, దానిని అడ్డుకునేందుకు వెళ్లిన తమపై దౌర్జన్యానికి పాల్పడడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు చొరవ తీసుకొని సంబంధిత స్థలంపై సమగ్ర దర్యాప్తు చేయించి ఆ స్థలం దక్కేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కుంచే శ్రీహరి, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమానికి నిత్యవసరవస్తువులు, భోజనాలు పంపిణి



**పోలవరం,విశ్వం వాయిస్ న్యూస్:** :దేవొక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో కుష్టి రోగులకు 12,000 వేల రూపాయలు విలువ చేసే నిత్యవసర వస్తువులు,భోజనాలు పంపిణీకి ఆర్థిక సహాయం అందించిన దాతలు మంగన్న సర్జికల్ అండ్ మెటర్నటీ నర్సింగ్ హెూమ్ తాళ్లపూడి డాక్టర్ మూర్తి 6,000 వేల రూపాయలు,పెనుమాక జ్యోత్స్న కుమార్తె మానస పుట్టినరోజు సందర్భంగా 6,000 వేల రూపాయలు విరి ఇరువురి ఆర్థిక సహాయం అందించడం జరిగింది అని,ఆర్థిక సహాయం అందించిన దాతలకు దేవొక్తి చిడిపి సోషల్ సర్వీస్ ప్రతినిధులు ప్రత్తిపాటి అబెడ్నెగో ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారు గోవిందమాంబ ఉత్సవములు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక రాజమండ్రి నల్ల మందు సందులో గత 57 సంవత్సరములుగా నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారు గోవిందమాంబ ఉత్సవములు ఎంతో వైభవంగా జరుగుచున్నవి. ఈ కార్యక్రమానికి శనివారం ఉదయం మార్కండేయ స్వామి వారి ఆలయ భక్తి మండలి వారిచే పారాయణం మరియు అనేక భక్తి పాటలతో భజన కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్ర మము రాజమండ్రి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో గండే బత్తుల శ్యామ్,పాలమూరు సతీష్ కుమార్, గుడివాడ కామేశ్వరరావు, చించినాడ తాతాజీ సౌజన్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు.





ఆదివారం/24/నవంబర్/2024
www.viswamvoice.com
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

# యదేచ్ఛగా కలప అక్రమ రవాణా



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**తూర్పు గోదావరి సీతానగరం మండలంలో పలు గ్రామాల మీదుగా ప్రతి రోజూ దేవీపట్నం మండలంలోని పలు గ్రామాల నుండి అక్రమ కలప రవాణా యథేచ్ఛగా సాగుతోంది. కొంతమంది కలప వ్యాపారులు అక్రమ సంపాదనే ధ్యేయంగా ఇష్టారీతిగా చెట్లను నరికి ఇటుక బట్టీలకు, పొగాకు బేరన్ లకు, కార్కానాలకు,కలప మిల్లులకు తరలిస్తున్నారు. అటవీ పుల్లను తరలించడంలో కూలీలను వేన్ లపై పమాధకరంగా కూర్చోబెట్టి మితి మీరిన వేగంతో దళారులు పుల్ల వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కొంతమంది అటవీ అధికారులతో చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నట్లుగా పలు ఆరోపణలు ఆ నోటా ఆ నోట బలంగానే వినిపిస్తున్నాయి. దాంతో పర్యావరణానికి తూట్లు పడుతున్నాయి. అడవులు,హరితహారం కు సంబంధించిన మొక్కలు అక్రమ కలప వ్యాపారుల కంటపడితే ఖతమైపోల్సిందేనని ప్రకృతి ప్రేమికులు అంటున్నారు. గత ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు పునర్మానానికి దేవీ పట్నం మండలం నుంచి సుమారు 40 గ్రామాలకు పైగా గ్రామాలను ఆగ్రామాల్లో ఉన్న ప్రజలను ఖాళీ చేసి వారికి నష్టపరిహారాన్ని అందించి పునరావాసం కల్పించి వేరే గ్రామాలకు తరలించడం జరిగింది. ఇదేఅదునుగా చూసుకున్న అక్రమ కలప వ్యాపారులు ఖాళీ అయిన గ్రామాల నుండి చెట్లను,సమీప అటవీ సంపదను నరికి ఐసర్ వ్యాన్,ట్రాక్టర్లు ద్వారా సొమ్ము చేసుకుంటున్నారు. ఐసర్ వేన్ పై సాధారణ పుల్ల వేసి అడుగు భాగంలో విలువైన కలపను తరలిస్తున్నట్టుగా పలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. టేకు,రోజ్ ఉడ్ వంటి దుంగలను కారా?నాలకు తరలించి అధిక లాభం కూడిన వేలల్లో రూపాయలు సంపాదింకుంటున్నట్లుగా ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఈ కలప వ్యాపారంలో అత్యధికంగా వేప,తుమ్మ, వంటి చెట్ల కలపను నరుకుతూ ప్రతి రోజు తెల్లవార్లూ, పగటి సమయంలోనూ కూడా పదుల సంఖ్యల వ్యాన్లతో వ్యాపారం చేస్తుండడం గమనార్హం. ఇంత జరుగుతున్నా అటవీ అధికారులు అటువైపు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు తావిస్తోంది. మండల పరిధిలో ఉన్న ఇటుక బట్టీలకు ఈ కలప తరలడంతో బట్టి ప్రాంతంలో ఉన్న ప్రజలు ఆ పొగకు లేనిపోని రోగాలు కొని తెచ్చుకుంటున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీల వల్ల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇకనైనా పర్యావరణ చట్టాల ప్రకారం చెట్లను నరికి వ్యాపారం చేసే అక్ర



మార్కులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సీతానగరం మండలంలో గతంలో ఎఫ్ఎస్ఓ అధికారి మండల పర్యవేక్షణ చేస్తూ విలువైన అక్రమ కలప రవాణాను అడ్డుకొని తగిన చర్యలు చేపట్టిన సందర్భాలు ఉన్నాయి. గడిచిన ప్రభుత్వం ఐదేళ్లుగా సీతానగరం మండలంలో అటవీశాఖ అధికారులు కనుమరు కావడంపై ప్రకృతి ప్రేమికులు మండిపడుతున్నారు. మొక్కుబడికి మాత్రమే మండల సర్వసభ్య సమావేశంలో చిన్నపాటి అటవీ శాఖ ఉద్యోగి కనిపించి ఆ తర్వాత మండలంలో ఏ అటవీశాఖ అధికారి కనబడటం లేదని పలువురు నాయకులే అంటున్నారు. మండలాన్ని ఆనుకుని పురుషోత్తపట్నం గ్రామ సమీపంలో అటవీ ప్రాంతం ఉన్నా గానీ అటు నుంచి ఎంత కలప మాయమైపోయినా అధికారులు స్పం దించిన దాఖలాలు కనిపించడం లేదని పలువురు అంటున్నారు. ఇకనైనా జిల్లా అటవీ శాఖ అధికారులు తక్షణమే స్పం దించి మండలంలో అధికారులను ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాలు,ప్రకృతి ప్రేమి కులు కోరుతున్నారు.

### డిసెంబర్1న శ్రీవడ్డి పోలమాంబ కుంచమాంబ

# 108వ రెల్లికుల జాతర మహెూత్సవాలు

**1లక్ష 10 వేల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుంటారని అంచనా**

**ప్రజలందరికీ జాతరకు ఆహ్వానం పలుకుతున్నాం - జాతర కమిటీ అధ్యక్షులు అల్లం పోలయ్య**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డిసెంబర్ 1వ తేదీ నుంచి శ్రీవడ్డి పోలమాంబ కుంచమాంబ 108 వ రెల్లికుల జాతర మహెూత్సవాలు నిర్వహిస్తున్నా మని జాతర కమిటీ అధ్యక్షులు అల్లం పోలయ్య తెలిపారు.ఈ జాతర మహెూత్సవాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి జనవరి 7వ తేదీ వరకు జరుగుతాయని వివరించారు. డిసెంబర్ 1వ తేదీన గంగాలమ్మ జాతర జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 2వ తేదీన దారుల కట్టుట,నీళ్ల బావుట నిర్వహిస్తామని అన్నారు. డిసెంబర్ 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఆకాశ దీపాలు ఉత్సవం జరుగుతుందన్నారు. డిసెంబర్ 14 తేదీన సత్తెమ్మ తల్లి పిడతల ఉత్సవాలు,15వ తేదీ సాయంత్రం 3 గంటలకు మరిడమ్మ తల్లి ఉత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. డిసెంబర్ 16వ తేదీ అమ్మవార్లకు రంగులు వేసేందుకు తీసుకు వెళ్ళడం జరుగుతుందని అన్నారు. డిసెంబర్ 18వ తేదీ సాయంత్రం పూలఘట్టం జరుగుతుందన్నారు. డిసెంబర్ 19వ తేదీ చల్ల ఘట్టం నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా డిశంబర్ 23వ తేదీన రంగులు వేసిన అమ్మవార్లను ఆలయంలోకి తీసుకురావడం జరుగుతుందని వివరించారు. జనవరి 1వ తేదీన దుర్గాలమ్మ బావుట జరుగుతుందని పేర్కొన్నారు. జనవరి 6వ తేదీన సోమవారం రాత్రి 10గం.లకు ప్రత్యేక ఆకర్షణగా అద్భుతమైన బాణాసంచా కార్యక్రమంతో పాటు, తొలి ఏళ్ల రాత్రి, అమ్మవార్ల ఊయల సేవ నిర్వహిస్తామని అన్నారు. జనవరి 7వ తేదీన ముగింపు సందర్భంగా అమ్మవార్ల అనువు జరుగుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా తమ పూర్వీకుల నుంచి వడ్డి పోలమాంబ కుంచమాంబ రెల్లికుల జాతర మహెూత్సవాలు జరుగు తున్నాయని అన్నారు. ఈ జాతర మహెూత్సవాలకు



ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుంచి సుమారు 1లక్ష ,10, వేల మంది భక్తులు హాజరై అమ్మవార్ల ను దర్శించుకుంటారని అంచనా వేస్తున్నట్లు జాతర ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీవడ్డి పోలమాంబ కుంచమాంబ 108 వ రెల్లికుల జాతర మహెూత్సవాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెల్లి కుల సంఘ పెద్దలు మాజీ కార్పొరేటర్ చెన్నా వీరభద్రరావు, నిలాపు వెంకటేశ్వరరావు, ముత్యాల శివ, కారంగి వీర్రాజు,మీసాల శివరామకృష్ణ,ముత్యాల మురళీకృష్ణ, బంగారు బుల్లెట్ ప్రసాద్,చెన్న వెంకటరమణ, అల్లం విజయ్ కుమార్, ముత్యాల చిన్న అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 75వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి అని తెలుగుదేశం పార్టీ కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి దారా యేసురత్నం పేర్కొన్నారు.స్థానిక దేవిచౌక్ సెంటర్ నందు రత్నం ఆర్గనైజేషన్ ఆఫీసు జరిగిన సమావేశానికి తాళ్ళూరి బాబూ రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహిస్తూ మాట్లాడుతూ భారతదేశంలో పుట్టిన ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన హక్కుల కొరకు,బాధ్యతల కొరకు, తెలియజేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది, కనుక ఈనెల 26వ తారీఖున 75వ రాజ్యాంగ దినోత్సవము స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్యవిగ్రహం వద్ద ఉదయం నుండి జరుగే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా కోరారు. దారా యేసురత్నం మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగంపై విద్యార్థులలో అవగాహన కల్పించవలసినదిగా డైరెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఎడ్యుకేషన్ వి. విజయరామరాజు 28-10-2024 న RC No ESEO2-TRGC/4/2 024-SCC నీవిడుదల చేసినారు.కనుక ప్రతి పాఠశాలలో విద్యార్థులకు వ్యాచరచన పోటీలను,క్విజ్ పోటీలను, గ్రూప్ డిస్కషన్లు తదితర పోటీలను ఏర్పాటు చేసి విద్యార్థులలో రాజ్యాంగంపై అవగాహన కల్పించవలసినదిగా కోరినారు.ఈ సమావేశంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు కోరుకొండ చిరంజీవి, ఎస్సీ ఎస్టీ యూత్ నాయకులు అర్థాల కుమార్ బాబు, ఎస్సీ ఎస్టీ నాయకులు కొల్లాటి చిట్టిబాబు మోత్రపు రాజుబాబు, ఉసురుమర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

### బూరుగుపూడి ఆవ భూముల పరిశీలించిన

# విజిలెన్స్ ఎస్పి స్నేహిత



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గ కోరుకొండ మండలం బూరుగుపూడి ఆవ భూములలో గత వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర స్థాయిలో అవినీతి జరిగిందని, ఈ విషయాన్ని రాజానగరం నియోజకవర్గం అఖిలపక్షం ఆధ్వర్యంలో హైకోర్టుకు వేసిన విషయం పాఠకులకు విధితమే. శనివారం విజిలెన్స్ ఎస్పి స్నేహిత ఆధ్వర్యంలో రెవెన్యూ, వ్యవసాయశాఖ, నేటిపారుదల అధికారులు ఆవ భూములను పరిశీలించి, అవినీతి అక్రమాలపై విచారణ ముమ్మరం చేస్తున్నట్లు తెలియవచ్చింది. సుమారు 356 ఎకరాలకు సంబంధించిన నష్టపరహారాలపై ఆరా తీయనున్నారు. ఆవ భూములకు సంబంధించి 365 ఎకరాలకు వారం రోజుల్లో సర్వే పూర్తిచేయాలని, సంబంధిత లావాదేవులపై విచారణ చేసి వివరాలు సేకరించవలసిందిగా తెలియవచ్చింది. ఈ క్రమంలో తాసిల్దార్ సుస్వాగతం, విజిలెన్స్ అధికారులు, వ్యవసాయశాఖ అధికారిణి గౌరీదేవి, నీటిపారుదలశాఖ అధికారులు జగదీష్, ఆనంద్, రెవెన్యూశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పజల పక్షాన నాగొంతు వినిపిస్తా

- యువతకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- కూటమి అభ్యర్థిని పోటీగా భావించను
- నా తండ్రి హర్ష పోరాటపటిమే నాకు బలం
- ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి జీ.వీ. సుందర్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గత ఎన్నికల ముందు రాష్ట్రం లోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన ఎన్నికల హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి జివి సుందర్ డిమాండ్ చేశారు. స్థానిక రాజీవ్‌గాంధీ డిగ్రీ కళాశాల సమావేశపు హాలులో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సుందర్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే మొదటి సంతకం మెగా డిఎస్సీ ఫైల్‌పై పెడతానని చంద్రబాబు నాయుడు ప్రకటించారని, అయితే అధికారంలోకి వచ్చి 5నెలలు గడుస్తున్నా సంతకం పెట్టారు తప్పితే డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వంలో 2018లో డిఎస్సీ నోటిఫికెషన్ ఇచ్చినప్పటికీ పోస్టులు భర్తీ చేయకపోవడం వల్ల వయోపరిమితి మించి పోయిన అనేక మంది అభ్యర్థులు నష్టపోయారన్నారు. ఇప్పుడ్కెనా నోటిఫికేషన్ ఇచ్చి త్వరగా పోస్టులు భర్తీ చేస్తారనుకుంటే ఎస్సీఎస్టీ వర్గీకరణ అంశం నేపథ్యంలో వచ్చే ఏడాది ఫిబ్రవరికి డిఎస్సీ నోటిఫికేషన్‌ను వాయిదా వేసి నిరుద్యోగుల ఆశలపై నీళ్ళు చల్లార న్నారు. రాష్ట్ర హెూంశాఖామంత్రి రాష్ట్రంలో పోలీస్ శాఖను పటిష్ట పరుస్తామని ప్రకటించారని, అయితే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోలీస్ ఉద్యోగాలను భర్తీ చేయకుండా పోలీస్ వ్యవస్థను ఏవిధంగా పటిష్టం చేస్తారని ప్రశ్నించారు. పోలీస్ ఖాళీల భర్తీ చేయడంలో కూడా పిజికల్ పరీక్షలను ఫిబ్రవరికి వాయిదా వేశారని, అలాగే గ్రూప్1 పోస్టుల భర్తీని వాయిదా వే శారని, నిరుద్యోగ భృతి సైతం ఇవ్వడానికి బడ్జెట్‌లో నిధులు కేటా యించలేదన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు శాసనసభా నాయకునిగా కొత్త పాలసీలను తీసుకువస్తామని ప్రకటించడాన్ని స్వాగతిస్తామని, అయితే పాలసీల రూపకల్పనతో సరికాదని, నిధులు కూడా కేటాయించాలన్నారు. రాష్ట్రంలో గంజాయిని అదుపు చేయడానికి డ్రోన్‌ల ద్వారా సీడ్ స్థాయిలోనే అరికడతామని ప్రకటించారని, ఈ విషయంలో ప్రభుత్వానికే గనుక చిత్తశుద్ధి ఉంటే గత ఎన్నికల ముందు విశాఖపట్నంలో పట్టుబడ్డ 25,000 కోట్ల విలువైన మాదకద్రవ్యాల గురించి మాట్లాడాలన్నారు. అమెరికాలో చదువుకోవడానికి దేశ వ్యాప్తంగా 3,10,000 మంది విద్యార్థులు వెళుతుంటే అందులో 56శాతం మంది తెలుగువారే వెళుతుండటం పట్ల గర్వపడుతున్నామని చంద్రబాబు క్రటించారని ఇది చాలా అభ్యంతరకరమన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యకు సరైన అవకాశాలు లేకపోవడం వల్లనే అంతమంది అమెరికా చదువులకు పోతున్నారని, 14ఏళ్ళపాటు రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు నాయుడు ఆ స్థాయిలో విద్యావ్యవస్థను అభివృద్ధి చేయకపోవడం పట్ల సిగ్గుపడాలన్నారు. బాబు వస్తే జాబ్ వస్తుందని ప్రచారం గుప్పించారని, అయితే బాబు వచ్చారు గానీ జాబ్ మాత్రం పోస్టుపోన్డ్ అవుతుందని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వస్తే వర్క్‌ఫ్రం హెూం, వర్క్ స్టేషన్‌లు గ్రామాల్లోనే పెట్టిస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం వస్తే సామాన్యులపై జరిగిన అట్రాసిటీపై చర్యలు తీసుకుంటామన్నారని, అయితే కేవలం తమ కార్యాకర్తలపై జరిగిన దాడులు విషయంలోనే కేసులు పెడుతున్నారన్నారు. సోషల్ మీడియాపై కేసులు పెట్టి వేధింపులు చేయడం సరికాదన్నారు. గత ప్రభుత్వంలో ఇలా జరగడం వల్లే ఆ ప్రభుత్వాన్ని ఓడిరచారన్నారు. తాను సామాన్యప్రజల గొంతుకన్కె ప్రశ్నిస్తూనే ఉంటానన్నారు. తన తండ్రి మాజీ ఎంపి జివి హర్షకుమార్ పోరాట పటిమే తనకు బలమన్నారు. ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మంచి స్పందన కన్పిస్తుందన్నారు. తన పిలుపుతో 63వేల మంది ఓటు హక్కు నమోదు చేయించుకున్నా రన్నారు.తనకు కూటమి అభ్యర్థిని ఏమాత్రం పోటీగా అనుకోవడం లేదన్నారు.ఆయన వద్ద డబ్బులు ఉండవచ్చని, అయితే తాను విద్యావంతుడిని అని, సామాన్యుల పక్షాన పనిచేస్తానని అన్నారు.

# పేదలఆరోగ్యానికి చంద్రబాబు నాయుడు భరోసా : బత్తుల

## -సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందచేత




**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలో బలహీన వర్గాల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భరోసాగా నిలుస్తున్నారని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. శనివారం కోరుకొండ జనసేనపార్టీ కార్యాలయంలో రాజానగరం నియోజకవర్గంలోని బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సుమారు 30 లక్షల విలువైన చెక్కులను బత్తుల బలరామకృష్ణ వెంకటలక్ష్మి దంపతులు అందజేశారు.ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో చెయ్యని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలోని పేదల వైద్యానికి అయ్యే ఖర్చులో అత్యధిక భాగాన్ని అందచేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన అధునాతన వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. గత ఐదు సంవత్సరాల వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధిని పట్టించుకోలేదన్నారు. గత ప్రభుత్వ హయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి చర్యలు చేపట్టారన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన సైనికులు, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్రలో బిజెపి ఎన్డీఏ కూటమి ఘన విజయం

**క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్ ఆధ్వర్యంలో సంబరాలు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకుడు క్షత్రియ బాలసుబ్రహ్మణ్యం సింగ్ ఆధ్వర్యంలో స్థానిక దేవిచౌక్ వద్ద విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి లడ్డూలను ప్రజలకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో బిజెపి నాయకులు రోవ్విడి సురేష్, హీరాచంద్ జైన్, రౌతు వాసు, తంగుడి వెంకటరావు, గుర్రాకుల చిన్ని, కారుమూరి సురేష్, చింతపల్లి సతీష్, తొర్రేడు రామా రావు, సంజయ్, కేవీపీ లక్ష్మి, ఉమ్మి తులసి, పెద్దిరెడ్డి రాజే శ్వరి, రొక్కం రాజేష్, రామేనిమోహన్ , జనసేన నాయకులు పాలిక సతీష్, మంచాల సునీల్,రమణకుమారి, కవికొండల శేషగిరిరావు, విశ్వేశ్వరరావు పెద్దఎత్తున మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోల్డెన్ ప్లే బటన్ అందుకున్న టిక్ టాక్ దుర్గారావు

**- అభినందించిన ఫేమస్ ప్రసాద్, సుగుణ మారెళ్ల**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** టిక్ టాక్ దుర్గారావు యూట్యూబ్ ఛానల్ లో 1 మిలియన్ రీచ్ అయ్యిన సంధర్బంగా గోల్డెన్ ప్లే బటన్ అందుకున్న సందర్బంగా శనివారం ఉదయం చొప్పెల్ల గ్రామంలో లక్కీ ఫోటో గ్రఫీ స్టూడియో నందు ఫేమస్ ప్రసాద్,లక్కీ (ఎన్.ఎస్) సమక్షంలో వేడుకలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిక్ టాక్ దుర్గారావు దంపతులు,సుగుణ మారెళ్ల, గోదావరి విజయ్,కోమటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజాధనంతో జగన్ జల్సాలు - విలాసాలు

- అదానీ స్కాంలో జగన్ పాత్ర ఉంది
- ఏ స్కాంలో అయినా ఆయనే ఎ1
- ప్రపంచ అవినీతిలో గోల్డ్ మెడల్ జగన్ కే
- ప్రజలకు ముఖం చూపలేక బెంగుళూరు పారిపోయిన జగన్
- అసెంబ్లీకి రానప్పుడు రాజీనామా చేయాలి
- ఐదేళ్ళలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది
- పాత్రికేయుల సమావేశంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఘాటు విమర్శ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైసీపీ పాలనలో జగన్ విలాసాలకు రూ.5,701 కోట్ల ప్రజాధనంతో జగన్ జల్సా పథకాన్ని అమలు చేశారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాధనాన్ని జగన్ ఏం విధంగా దుర్వినియోగం చేశారో వివరించారు. జగన్ తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చొని జగన్ రూ. 5,701 కోట్లతో జల్సాలు చేశారని,కేవలంఎగ్ పఫ్ లు తినడానికి రూ.3.62 కోట్లు ఖర్చు పెట్టారని ఎద్దేవా చేశారు. ప్యాలస్ లోపెన్నులు, పేపర్లు కోసం రూ.3.84 కోట్లు, తాడేపల్లి ప్యాలెస్ ఐరన్ ఫెన్సింగ్ కోసం రూ.12.85 కోట్లు, సచివాలయాలకు రంగులువేసి తొలగించేందుకు రూ.3 వేల కోట్లు, సర్వేరాళ్ళ మీద జగన్ ఫోటోలు కోసం రూ.700 కోట్లు, ప్రకటనల పేరుతో సాక్షికి దోచి పెట్టింది రూ. 500 కోట్లు, పట్టా దారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటో కోసం రూ.13 కోట్లు, ప్యాలెస్ లో ప్రభుత్వ ఖర్చుల కోసం రూ. 15.25 కోట్లు, మద్యం షాపుల్లో ఎలుకలు పట్టేందుకు రూ.1.36 కోట్లు, ప్యాలెస్ వద్ద 986 మంది సెక్యూరిటీ కోసం రూ.1000 కోట్లు,ప్రహారికి రూ.10 కోట్లు, ప్యాలెస్ ముందు రోడ్డు నిర్మాణానికి రూ. 5 కోట్లు, జగన్ కుటుంబ వ్యక్తిగత టూర్ల కోసం రూ. 22.52 కోట్లు, ప్యాలెస్ లో తాత్కాలిక పనుల కోసం రూ. 22.50 కోట్లు దర్జాగా ఖర్చుచేసి దుబారా చేశారని వివరించారు. జగన్ నేరాల ఖ్యాతి దేశంలోని సి.బి.ఐ.ని దాటి ప్రపంచంలోని యు.ఎస్. కోర్టు ఆఫ్ జస్టిస్ కి వెళ్ళిందని ఎద్దేవా చేశారు. ప్రంపంచ అవినీతి పోటీలు పెడితే జగన్ కు గోల్డ్ మెడల్ వస్తుందని విమర్శించారు. ఐదేళ్ళపాటు రాష్ట్రాన్ని ఇంత అవినీతి పరుడు పాలించాడని ప్రజలకు అర్థమైందన్నారు. జగన్ బ్రాండ్ అవినీతి అన్నారు. అదాని స్కాంలో జగన్ పాత్ర ఉందాలేదా చెప్పాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆయన సొంత చెల్లి షర్మిల చెప్పినట్లు అసెంబ్లీకి రాకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ముఖం చూపలేక జగన్ బెంగుళూరు పారిపోయారని విమర్శించారు. జగన్ అసెంబ్లీకి ఎందుకు రావడంలేదోవైసీపీ నాయకులు ఆయననే అడగాలని సూచించారు. రానున్న ఐదేళ్లలో రాష్ట్రం ఊహించని రీతిలో అభివృద్ధి చెందుతుం దన్నారు. డీఎస్సీ,ఇతర ఉద్యోగాల కల్పన కు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న పుష్కరాల సమయానికి రాజమండ్రిలో శాంతి భద్రతలు రావాలని, బ్లేడ్ బ్యాచ్ గంజాయి బ్యాచ్ లు లేకుండా ప్రశాంతంగా ఉండేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం, భాస్కర్ నగర్ భూ ఆక్రమణలు గురించి అసెంబ్లీ లో మాట్లాడినట్లు చెప్పారు. భూ ఆక్రమణలపై విచారణ జరుగుతుందని మంత్రి అనగాని సత్యకుమార్ చెప్పారని, పేపర్ మిల్లు కార్మికులకు న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేశామని,ల్యాండ్ గ్రాబింగ్ నిషేధ చట్టం-2024 తీసుకు వచ్చామని , ఎవరైనా భూములను ఆక్రమిస్తే ఆరు నెలల్లో చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. అసెంబ్లీ సమావేశాలు బాగా జరిగాయని, మంత్రులు బాధ్యతగా సమాధానాలు చెప్పారని పేర్కొన్నారు. మీడియా సమావేశం లో టీడీపీ నాయకులు వర్రే శ్రీనివాస్,నక్కా చిట్టిబాబు, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, నల్లం శ్రీను,కొయ్యల రమణ, ద్వారా పార్వతి సుందరి,యిన్నమూరి రాంబాబు, కంటిపూడి శ్రీనివాస్,బుడ్డిగ రవి, కడలి రామకృష్ణ, పోలాకి పరమేష్ పాల్గొన్నారు.

# అదాని,జగన్ వ్యవహారంలో మోదీ పాత్రను నిగ్గుతేల్చాలి

**జగన్ తీరుతో రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింది**

**జగన్ అవినీతిని నిగ్గుతేల్చేవరకు షర్మిలరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నిద్రపోము**

**మాజీ అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాసరావు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పొందంలో అదాని నుండి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ముడుపులు అందుకున్న వ్యహారంతో రాష్ట్ర ప్రతిష్ట అంతర్జాతీయ స్థాయిలో దెబ్బతిందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాసరావు ఆందోళన వ్యక్తం చేశారు.స్థానిక టినగర్‌లోని ఆయన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొవ్వూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ సోలార్ విద్యుత్ కొనుగోలు ఒప్పొందాలలో జరిగిన అవక తవకలపై అమెరికాకు చెందిన పెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెష్టగేషన్ సంస్థ దర్యాప్తులో అదాని నుండి జగన్ ప్రభుత్వం ముడుపులు తీసు కున్నట్లు తేటతెల్లం అయ్యిందన్నారు. ఈ అంశంపై దర్యాప్తు చేస్తామని ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ప్రకటించిందని,ఆర్‌ఎస్‌ఎస్ భావ జాలం ఉన్న ప్రధాని మోదికి అదాని బినామి అన్న ఆరోపణలు ఉన్నాయన్నారు.ఈ నేపధ్యంలో అదాని, జగన్ వ్యహారంలో మోదీ పాత్రను నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. జగన్ ప్రభుత్వం స్వప్రయోజనాలు ఆశించి రూ.1750 కోట్లు ముడుపులు తీసుకుని సోలార్ విద్యుత్ ఒప్పొందాలు 20ఏళ్ళ కాలానికి చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రజలపై రూ.72వేల కోట్ల భారం పడుతుందన్నారు.ఈ భారాన్నే ట్రూఆఫ్ ఛార్జీలు, ఇతర ఛార్జీలు కింద ప్రజలపై రుద్దతున్నారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోలు ఒప్పొం దంలో వచ్చిన ఆరోపణలపై జగన్ మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చిన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దోచుకున్న డబ్బులను విజ యసాయి రెడ్డి వంటి ఆర్థిక సలహాదారులు సహకారంలతో అమెరికా నుండి బాండ్ల రూపంలో తెచ్చుకున్నారని ఆరోపించారు. జగన్ రెడ్డి అవినీతి వ్యవహారాలను బయటపెడుతుంటే పిసిసి అధ్యక్షురాలు షర్మిలరెడ్డి, ఆమె తల్లిని వైసిపి నేతలతో తిట్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసమే షర్మిల నిరం తరం పనిచేస్తున్నారన్నారు.

మీ జగన్ అవినీతిని నిగ్గుతేల్చేవరకు షర్మిలరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నిద్రపోదన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

- ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటించాలి
- ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి.
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రత చర్యలు :కలెక్టర్ పి. ప్రశాంతి




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డిసెంబర్ 5వ తేదీన నిర్వహించనున్న తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సజావుగా ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు పూర్తి చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో తూర్పు,పశ్చిమగోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియకు సంబంధించి రెవిన్యూ పోలీస్ ఇతర ఎన్నికలు విధులు నిర్వహించే ఎంసిసి, ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి,ఎం సి ఎం సి బృందాల చేపట్టి నిధులపై కలెక్టర్ పి ప్రశాంతి,ఎస్పి డి.నర్సింహ కిషోర్ ,జెసి చిన్న రాముడు, సహాయ ఎన్నికల అధికారి, డి ఆర్వో టి సీతారామ మూర్తి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో డిసెంబర్ 5 వ తేదీన నిర్వహించనున్న తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ఎన్నికల ప్రవర్తన నియమావళికి అనుగుణంగా సజావుగా నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మొత్తం అయిదు మంది అభ్యర్థులు పోట లో ఉన్నారని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 20 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. మొత్తం 2894 మంది ఉపాధ్యాయుల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 1589 పురుషులు కాగా 1305 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి 21 మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ బృందాలు, 20 ఎఫ్ ఎస్ టి బృందాలు, 6 ఎస్ ఎస్ టి బృందాలను. నియమించమన్నారు. అన్ని సెక్టోరల్ రూట్ అధికారులు ముందుగానే వారికి కేటాయించిన మండలాల్లోని రూట్ లను పరిశీలిం చుకోవాలన్నారు. వనరులబుల్ పోలింగ్ కేంద్రాలను ముందుగానే భారీ బందోబస్తు ఏర్పాటు చేయాల న్నారు. పోలింగ్ కు ముందురోజు పోలింగ్ మెటీరి యల్ ఆర్ట్స్ కళాశాల లో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే పిఒ, పిఓలకు, ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికి శిక్షణ ఇవ్వడం జరి గిందన్నారు. అనుభవం కలిగిన వారికి ఎన్నికల విధుల్లో నియమించడం జరిగింది అని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని, త్రాగునీరు, విద్యుత్ , షామి యానాలు, ర్యాంపులు, టాయిలెట్, టెలిఫోన్, తదితర వసతులను కల్పించామన్నారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో డిసెంబర్ 5 వ తేదీన నిర్వహించనున్న తూర్పు, పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 20 రూట్లలో, పోలింగ్ కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అదేవిధంగా పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రం లోను, రిసెప్షన్ సెంటర్ నందు, ప్రవేశ ద్వారము, బయటికి వెళ్లే మార్గం నందు పోలీస్ భద్రతను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా అంతర్ జిల్లాల సరిహద్దుల్లో ని చెక్ పోస్ట్ నందు ఫ్లేయింగ్ స్క్వాడ్స్ నిఘా ఉంచడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు. డిఆర్ఓ, సహాయ ఎన్నికల అధికారి టి. సీతారా మమూర్తి, ఎన్నికల అధికారి ఎమ్. మాధురి, ఆర్డీవోలు ఆర్. కృష్ణ నాయక్, రాణి సుస్మిత, డి.ఎస్.పిలు టీవీఆర్కే కుమార్, కే.రమేష్ బాబు, డీటిఓ ఎన్. సత్య నారాయణ, జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, యువతులపై అత్యాచారాలు, అఘాయిత్యాలు అరికట్టాలి

**- జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మోతా శారద**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలు, యువ తులపై అత్యా చారాలు, అఘా యిత్యాలు అధిక మయ్యాయని వాటిని అరికట్టడానికి చర్యలు చేపట్టకపోతే పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళారెడ్డి ఆదేశాల మేరకు మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని జిల్లా అధ్యక్షురాలు మోతా శారద వెల్లడిరచారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో మోతా శారద మాట్లా డుతూ మహిళలపై నేరాల నిరోధానికి ప్రభుత్వం డాక్యుమెంటరీలు రూపొందించి అవగాహన కల్పించాలని సూచించారు. గంజాయి,మద్యం వినియోగం అధికమై నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, కడియంలో, సాక్షాత్తూ హోమ్ మంత్రి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలో కూడా నేరాలు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వం నేరాల నియంత్రణ, నేరం చేసిన వారిపై కేసు నమోదు, శిక్షలు త్వరితగతిన వేసేందుకు చర్యలు తీసుకోవడంతో నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాజకీయ నాయకుల అండతో ఇటువంటి నేరాలకు పాల్పడుతున్న వారిని పోలీసులు వదిలేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో రాహుల్‌ను ప్రధాన మంత్రిగా, రాష్ట్రం లో వైఎస్ షర్మిళారెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేం దుకు డిసిసి అధ్యక్షుడు డా.టీకే విశ్వేశ్వరరెడ్డి నాయకత్వంలో పనిచేస్తామని తెలిపారు. రూరల్ మండల అధ్యక్షురాలు కె.పార్వతి, పెద్దిరెడ్డి పద్మావతి నాయుడు మాట్లాడారు. పాత్రికేయుల సమావేశంలో కె.లీలావతి, కె.సీత, కె.శుభలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# 1500వ రోజుకి చేరిన స్వర్ణాంధ్ర మొబైల్ అన్నదాన సేవలు



**అన్నార్తుల సేవలో స్వర్ణాంధ్ర సేవలు ఆదర్శనీయం.**

**జిల్లా అదనపు ఎస్పీ మురళీకృష్ణ ప్రశంసలు**

**పుష్కర ఘాట్ ప్రభుత్వ ఆసుపత్రి లాలాచెరువు వద్ద ప్రత్యేక భోజనం పంపిణీ**

**లబ్ధిదారులకు దుప్పట్ల పంపిణీ**

**మొబైల్ అన్నదాన సేవలు కొనసాగడానికి దాతలు సహకరించాలని రాంబాబు పిలుపు**

**6,60,000సుమారు (ఆరు లక్షల60వేల) మంది అవసరార్థులకు అన్నదానం**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నగరంలో అనాధలు, వృద్దులు, నిరాశ్రయుల కోసం స్వర్ణాంధ్ర సేవా సంస్థ విశేష సేవలు అందిస్తుందని తూర్పుగోదావరి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ బి ఎం మురళీకృష్ణ ప్రసంసించారు.శనివారం మధ్యాహ్నం స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత మొబైల్ అన్నదాన సేవా కార్యక్రమంలో మురళీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొబైల్ అన్నదాన సేవలు 1500 రోజులుగా నిరంతరం చేస్తున్న స్వ ర్ణాంధ్ర నిర్వాహకులు రాంబాబు సేవా నిరతిని మురళీ కృష్ణ అభినందించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు మురళీకృష్ణ చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు.రెండున్నర దశాబ్దాల నుండి స్వర్ణాంధ్ర సేవా సంస్థతో తనకు అనుబంధం ఉందని ఎలాంటి ప్రభుత్వ నిధులు లేకుండా నగరంలో స్వచ్ఛంద దాతలు సహకారంతో స్వర్ణాంధ్ర సేవలు నిర్వహించడానికి సహకరిస్తున్న అందరూ అభినంద నీయులన్నారు. స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లయన్ డాక్టర్ గుబ్బల రాంబాబు మాట్లాడుతూ అన్నార్తుల ఆకలి తీర్చడానికి 2020లో ప్రారంభించిన మొబైల్ అన్నదాన సేవలో నిరంతరంగా కొనసాగడానికి సహకరిస్తున్న దాతలకు సిబ్బందికి స్వీకరిస్తున్న లబ్ధిదారులకు కృతజ్ఞతలు తెలిపారు.స్వర్ణాంధ్ర సేవలో నిత్యం పనిచేస్తున్న సిబ్బందిని రాంబాబు ప్రత్యేకంగా అభినందించారు. తొలుత అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ ను దుస్సాలులతో సత్కరించి జ్ఞాపికను బహు కరించారు. స్వర్ణాంధ్ర వ్యవస్థాపకులు పడాల రామిరెడ్డి, వెల్ల మునసబు కొండలరావు, తేతలి రామచంద్రరెడ్డి ,స్వర్ణాంధ్ర మేనేజర్ హరికృష్ణ, సిబ్బంది కొండలరావు, ప్రసాద్, మీరా కుమారి, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డీఎస్సీ పోస్టు అరచేతిలో వైకుంఠమేనా..?

**- పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.కిరణ్ కుమార్**



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వం వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని పిడిఎస్ యు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మం ది నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. నవంబర్ మూడో తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్టు చెప్పిన ప్రభుత్వం తరువాత ఆరోతేదీ అని చెప్పి, చివరికి నోటిఫికేషన్ ను వాయిదా వేసి నిరుద్యోగు లను వంచనకు గురి చేసిందన్నారు.అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్పై మొదటి సంతకం అంటూ హడావుడి చేసిన చంద్రబాబు ఇంతవరకూ నోటిఫికేషన్ ఎందుకు ప్రకటించ లేదని విమర్శించారు.టెట్ తరువాత మూడు నెలల కాల పరిమితి ఉండాలనే సాకుతో కూటమి ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్కు కాల యాపన చేస్తోందన్నారు. మాజీ సీఎం వై.ఎస్ జగన్మోహన్రెడ్డి హయాంలో 6,100 పోస్టులతో డీఎస్సీ ప్రకటించగా,ఆ పోస్టులను కూడా కలుపుకుని 16,347 పోస్టుల్ని ప్రకటించి ఐదు నెలలు అవుతున్నా ఇంతవరకూ తేదీలు ఇవ్వ కుండా నిరుద్యోగులను కూటమి ప్రభుత్వం దగా చేస్తోందన్నారు.ఈ బడ్జెట్ సమావేశాల్లో డీఎస్సీ నోటిఫికేషన్ ప్రస్తావనే లేకపోవడం చూస్తుంటే, డీఎస్సీ అంశంపై కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ని విడుదల చేయాలని కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు.



# సినీ వాయిస్ CINEMA

## 'తండేల్' చైతూ.. సునామీ కటౌట్




టాలీవుడ్ యంగ్ హీరో నాగచైతన్య నటిస్తున్న లేటెస్ట్ మూవీ తండేల్ పై ఎలాంటి బజ్ క్రియేట్ అయిందో అందరికీ తెలిసిందే. కెరీర్ స్టార్టింగ్ నుంచి వైవిధ్యమైన ప్రాజెక్టులు ఎంచుకుంటూ దూసుకుపోతున్న చైతన్య.. తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఇప్పుడు తన కంఫర్ట్ జోన్ నుంచి బయటకొచ్చి తండేల్‌లో రూరల్ మాస్ క్యారెక్టర్ రాజు రోల్ చేస్తున్నారు. ఉత్తరాంధ్రకు చెందిన కొందరు మత్స్యకారుల జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా తండేల్ ను క్రేజీ డైరెక్టర్ చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. నేచురల్ బ్యూటీ సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఒక అందమైన ప్రేమ కథ ఈ సినిమాలో హైలెట్ కానుంది. బుజ్జి తల్లి పాట కూడా బాగా వైరల్ అవు తోంది. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమో షనల్ కంటెంట్ ను చూస్తుంటే.. నాగ చైతన్య సినిమాలో తన రోల్‌లో ఒదిగి పోయినట్లు అర్థమవు తోంది. ఎన్నడూ లేని విధంగా తండేల్ కోసం మేకోవర్ చేసుకున్న చైతూ.. సినిమా కోసం ఉత్తరాంధ్ర యాస ప్రత్యేకంగా నేర్చుకున్నారని వినికిడి. అయితే తండేల్ కోసం కర్త, కర్మ, క్రియ అన్నట్లు ఎంతో కష్టపడుతున్న చైతూ పుట్టిన రోజు నేడు. దీంతో ఆయనకు సోషల్ మీడియాలో తండేల్ మేకర్స్ ప్రత్యే కంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. "తండేల్ రాజు రోల్ భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చిరకాలం గుర్తుండి పోతుంది. 2025 ఫిబ్రవరి 7న బాక్సాఫీస్ వద్ద భారీ సునామీ.. యువసామ్రాట్ కు హ్యాపీ బర్త్ డే" అంటూ ట్వీట్ చేశారు. అదే సమయంలో పవర్ ఫుల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. అందులో భారీ ఆయుధంతో తుఫాను మధ్య ఓడపై నాగ చైతన్య నిలబడి కనిపించి అందరినీ ఆకట్టుకుంటున్నారు. మందపాటి గడ్డం, పొడవాటి జుట్టుతో రగ్డ్ లుక్ లో ఉన్న చైతూ పోస్టర్.. ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. చైతూ లుక్స్ చాలా సీరియస్‌గా కనిపిస్తుండటంతో.. ఆ సీన్ యాక్షన్ సీక్వెన్స్ కు సంబంధించి ఉంటుందని అంతా భావిస్తున్నారు. ఆ ప్రత్యేకమైన యాక్షన్ సీక్వెన్స్ మెయిన్ అట్రాక్షన్‌గా నిలవనున్నట్లు తెలుస్తోంది. ఇక సినిమా విషయానికొస్తే.. అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ నిర్మిస్తున్నారు.



## హాట్ డోస్‌తో రచ్చ చేస్తున్న నిక్కీ తంబోలి

మత్తెక్కించే అందాల షోతో మాయ చేస్తుంది నిక్కీ తంబోలి. ఫొటో షూట్‌లో సోకులన్నీ ప్రదర్శించేస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకే లేకుండా చేస్తుంది. ఇటీవల ఈ బ్యూటీ తాజాగా ఫోటో షూట్‌లో రెచ్చిపోతుంది. పరువాలన్నీ వడ్డించేస్తూ మైమరిపించేసింది.సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ పిక్స్ వైరల్ అవుతున్నాయి. జీరో సైజ్ అందాల షోతో కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది నిక్కీ తంబోలి. ఫొటో షూట్‌లో పరువాలన్నీ ప్రదర్శిం చేస్తూ రెచ్చిపోతుంది. నిక్కీ తంబోలి 1996 ఆగస్టు 21న మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌లో జన్మించారు. ఆమె బాల్యం నుండే మోడలింగ్, నటనపై ఆసక్తి పెంచుకున్నారు. నిక్కీ తన సినీ కెరీర్‌ను 2019లో ప్రారంభించారు. ఆమె తొలి చిత్రం "చీకటి గదిలో చితక్కొట్టుడు", ఇది ఒక తెలుగు హారర్-కామెడీ. ఈ సినిమాలో ఆమె నటన ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. నిక్కీ తంబోలి 2020లో బిగ్‌బాస్ హిందీ సీజన్ 14లో పాల్గొన్నారు. ఈ రియాలిటీ షో ఆమె కెరీర్‌కు మలుపు తిప్పింది. నిక్కీ తన దైనశైలితో ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో సఫలమయ్యారు నిక్కీ వివిధ భాషల్లో చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు పొందారు. ఆమె హిందీ, తమిళం, తెలుగు చిత్రాల్లో తానేంటో నిరూపించుకుంది. రియాలిటీ షోల్లో తన ప్రదర్శనతో పాటు, ఫిట్‌నెస్, ఫ్యాషన్ విషయంలోనూ నిక్కీ తరచూ వార్తల్లో ఉంటారు. ప్రస్తుతం సినిమాలతో పాటు టీవీ షోలు, స్పెషల్ సాంగ్స్‌తో ఫుల్ బిజీగా ఉంది బ్యూటీ సోషల్ మీడయాలోనూ ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు తన ఫొటో షూట్ పిక్స్ షేర్ చేస్తుంది.

## కేథరిన్ మూడ్ ఛేంజ్ అయినట్టుందే..!



కేథరిన్ థ్రెసా పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ లో అగ్ర కథానాయకుల సరసన నటించింది ఈ బ్యూటీ. బన్ని సరసన సరైనోడు చిత్రంలో లేడీ ఎమ్మెల్యేగా చక్కని నటనతో ఆకట్టుకున్న కేథరిన్ థ్రెసా కెరీర్‌లో నటించినవి కొన్ని సినిమాలే అయినా తనకంటూ నటిగా ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. బెల్లంకొండ సరసన జయ జానకి నాయక చిత్రంలో.. కళ్యాణ్ రామ్ సరసన బింబిసార అనే పునర్జన్మల నేపథ్యంలోని ఫాంటసీ డ్రామాలో నటించింది. మాచర్ల నియోజకవర్గంలో నితిన్ సరసన నటించింది. కానీ వీటిలో బింబిసార మాత్రమే హిట్టు. ఇతర సినిమాలు తనకు కలిసి రాలేదు. చిరు వాల్తేరు వీరయ్యలోను ఈ బ్యూటీ కనిపించింది. కానీ ఇటీవల చాలా కాలంగా తెలుగు చిత్రసీమకు దూరమైంది. ప్రస్తుతం సోషల్ మీడియాల్లో అభిమానులకు చేరువగానే ఉన్న ఈ బ్యూటీ తాజా హాలి ఫోటోషూట్ వైరల్ అవుతోంది.

---

### ప్రజా హక్కుల సభను
## విజయవంతం చేయండి

**రాష్ట్ర కార్యదర్శి బుగత బంగార్రావు**



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు సూపర్ సిక్స్ మాత్రమే కాదు ప్రజల కోరే, పీపుల్ సిక్స్, సాధించాలి అని, అలాగే తెలుగు నేల నుండి మత రాజకీయాలను తరిమెద్దాం, ప్రజా పోరాటాలతో నిజమైన ప్రజా ప్రతిపక్షాన్ని నిలబడదాం, అని చెప్పి డిసెంబర్ 4 న విజయవాడలో జరుగపుతున్న సభను విజయవంతం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పెద్ద ఎత్తున ప్రచారాలుచేస్తున్నారని బుగత బంగార్రావు తెలిపారు. సూపర్ సిక్స్ మాత్రమే కాదు పీపుల్స్ సిక్స్ ను అమలు చేయాలని అని అన్నారు

1.విద్యార్థులకు న్యాయమైన విద్యను ప్రభుత్వం ఉచితంగా అందించాలి. నూతన విద్యా విధానం రద్దు చేయాలి. విద్యారంగ ప్రైవేటుగా నిలిపివేయాలి. ప్రతి సంవత్సరం 15 లక్షలు ఉద్యోగాలు కల్పన కలిగే లా చెయ్యాలి.ఉద్యోగం ఇచ్చేవరకు నిరుద్యోగులకు నెలకి ఉద్యోగ భృతి 5000/ ఇవ్వాలి .

2.పరిశ్రమలు సంస్థలు ప్రైవేటుగా నిలిపివేయాలి అన్ని రంగాల కార్మికులకు ఆరోగ్య భీమా వర్తింపజేయాలి. ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలి. గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులకు 600 రూపాయలు కనీస వేతనం మరియు 200 రోజులు పరిధిలో కల్పించాలి ఎనర్జీ తరహాలోనే పట్టణ పేదలు కూడా సమగ్రమైన ఉపాధి హామీ పథకం రూపొందించి అమలు చేయాలి. నిరుపేదలకు భూమి, ఇల్లు లేని వారికి ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలి. పారిశుధ్య కార్మికులతో పాటు ఇతర కాంట్రాక్టు విధానం రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ప్రభుత్వ నియమాల ప్రకారం రూ. 35 వేలు కనీస వేతనం ఇవ్వాలి.

ఈ పీపుల్ సిక్స్ ని అమలు చేయాలని అన్నారు. విజయవాడలో డిసెంబర్ 4వ తారీఖున పెద్ద ఎత్తున సభ జరగబోతోంది. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ (ఎంఎల్) జాతీయ కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య హాజరు కానున్నారని అన్నారు. ఈ సభను విజయ వంతం చేయాలని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగార్రావు పిలుపు నిచ్చారు.

## బడినైనా ఎగ్గొట్టండి కానీ ఓటును ఎగ్గొట్టకండి

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ ముఖ్య ఎన్నికల అధికారి**




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మీరు అత్యవసరం అనుకుంటే ఒక రోజు తరగతి గదిలోని భోదనాశ్రవణం కార్యక్రమాన్ని అయినా కొట్టండి. కానీ ఓటు వేయడాన్ని మాత్రం ఎంత మాత్రం ఎగ్గొట్టొద్దని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ ముఖ్య ఎన్నికల అధికారి ఎస్.ఆంజనేయులు పిలుపు నిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ దేశాల్లో నిర్వహించే ఎన్నికల్లో అత్యధిక శాతం యువ ఓటర్లు వేసే ఓటు విధానం పైనే రాష్ట్రా, దేశాల మంచి ప్రభుత్వాలు ఏర్పాటు ప్రక్రియ ఆధారపడి ఉందని ఆయన వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం శ్రీ వీర వెంకట సత్య నారాయణ స్వామి దేవస్థానం ఉన్నత పాఠశాలలో నాలుగు, జూనియర్ కళాశాలలో మరో నాలుగు పోలింగ్ కేంద్రాలు ఉండగా ఇందులో జూనియర్ కళాశాల నాలుగు పోలింగ్ కేంద్రాలను ఆయన శనివారం పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ప్రకటన వెలువడడం, ఈ నవంబర్ 28 వరకు కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం ఉన్న నేపథ్యంలో ఎన్నికల కేంద్రాలను సందర్శించి, వాటిలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు అన్నిటిని క్షుణ్ణంగా పరిశీలించాలని, అలాగే 18 సంవత్సరాల నిండిన యువకులు అందరూ ఓటర్లుగా నమోదు అయ్యేందుకు వారికి అవగాహన సదస్సులను నిర్వహించడం ద్వారా కొత్త ఓటర్లను చేర్పించేందుకు కృషి చేయాలని, డిసెంబర్ తర్వాత అర్హత పొందే యువ ఓటర్లను ఇప్పటి నుంచే ఆకర్షించాని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించిన నేపథ్యంలో ఆయన నేడు అన్నవరంను సందర్శించారు. తొలుత ఉదయం రైల్వే స్టేషన్ నుంచి నేరుగా శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి సన్నిధికి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం స్థానిక జూనియర్ కళాశాలలోని విద్యార్థులతో మమేకం అయ్యారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన యువ విద్యార్థులు అందరూ ఓటర్లుగా నమోదు కావలసిన ఆవశ్యకతపై ఆయన వివరించారు. ప్రజాస్వామ్య ఎన్నికల్లో మంచి నాయకులను ఎన్నుకోవడం ద్వారా మంచి ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకునే బాధ్యత విద్యావంతులైన యువ ఓటర్లపైనే ఉందని ఆయన చెప్పారు. రాష్ట్రాలు బాగుంటే దేశం కూడా బాగుంటుందని, అందుకు ఎన్నికలు ప్రక్రియ దోహదం చేస్తుందని ఆయన వెల్లడించారు. అందువల్ల 18 ఏళ్ల నిండిన ప్రతి



యువ విద్యార్థి తప్పనిసరిగా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, విద్యార్థులు అప్పుడప్పుడు ప్రత్యేక పరిస్థితుల్లో బడి మానివేసినా పర్వాలేదు కానీ ఎన్నికల్లో ఓటు వేయడాన్ని ఎగ్గొట్టొద్దని, ఎన్నికల ప్రక్రియలో మాత్రం ఖచ్చితంగా పాల్గొని మీ వంతు విధిగా ఓటు వేయాల్సిన బాధ్యత అందరి విద్యార్థి ఓటర్లుపైనా ఉందని ఆయన నొక్కి చెప్పారు. స్థానికంగా ఉండే మీ ప్రాంత బిఎల్ఓ లకు ఈ నెల 28వ తారీకు లోపల కొత్త ఓటర్ల నమోదుకు దరఖాస్తులను సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ ముఖ్య ఎన్నికల అధికారి ఎస్.ఆంజనేయులు పిలుపు నిచ్చారు. అనంతరం ఆయన సూచన మేరకు అక్కడికక్కడే కొంత మంది అర్హత కలిగిన విద్యార్థులు కొత్త ఓటర్లుగా నమోదుకు తమ దరఖాస్తులను స్థానిక ఎన్నికల పోలింగ్ కేంద్రాల స్థాయి అధికారులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో శంఖవరం మండలం ఉప తహసిల్దార్ కిరణ్, ఎలక్షన్ సూపర్వైజర్ మురళీ, ఎలక్షన్ డిఈఓ సూర్య, అన్నవరం వీఆర్వోలు శ్రీనివాస్ రాధాకృష్ణ నూకరాజు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రఫ్ఫాడించిన రాహుల్, యశస్వి జైస్వాల్..

ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియా పట్టు బిగించింది. 46 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ నిలకడగా ఆడుతూ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. భారత ఓపెనర్లు యశస్వి జైస్వాల్(193 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సలతో 90 బ్యాటింగ్), కేఎల్ రాహుల్(153 బంతుల్లో 4 ఫోర్లతో 62 బ్యాటింగ్) అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగారు.దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది. 20 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత భారత ఓపెనర్లు ఆసీస్ గడ్డపై 100 ప్లస్ రన్స్ భాగస్వామ్యాన్ని నమోదు చేశారు. పిచ్ కూడా మారడంతో ఆసీస్ బౌలర్లకు కష్టమైంది. ఓపికగా ఆడిన భారత ఓపెనర్లు ఎలాంటి తప్పిదం చేయకుండా పరుగులు రాబట్టారు.

### ఆ ఇద్దరి వల్లే
## రాణించాను: హర్షిత్ రాణా



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీల గైడెన్సీతోనే రాణించానని యువ పేసర్ హర్షిత్ రాణా అన్నాడు. ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌లోకి అరంగేట్రం చేసిన హర్షిత్ రాణా(3/48).. ఫస్ట్ మ్యాచ్‌లోనే మూడు వికెట్లతో సత్తా చాటాడు. డేంజరస్ ట్రావిస్ హెడ్‌ను క్లీన్ బౌల్డ్ చేసిన రాణా.. నాథన్ లయన్(5)తో పాటు భారత బౌలర్ల సహనానికి పరీక్షగా నిలిచిన మిచెల్ స్టార్క్(26)లను పెవిలియన్ చేర్చాడు. హర్షిత్ రాణా అసాధారణ బౌలింగ్ ప్రదర్శనపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన హర్షిత్ రాణా.. తన అద్భుత ప్రదర్శన క్రెడిట్ బుమ్రా, కోహ్లీలకు ఇచ్చాడు.'జస్‌ప్రీత్ బుమ్రా తరుచూ నాతో మాట్లాడుతూ ఏ లెంగ్త్‌లో బౌలింగ్ చేయాలో సలహాలు ఇచ్చాడు. విరాట్ భాయ్ సైతం కీలక సూచనలు చేశాడు. ఈ ఇద్దరి గైడెన్స్ నాకు చాలా సహకరించింది. జస్‌ప్రీత్ బుమ్రా, విరాట్ భాయ్ తరుచూ నాతో మాట్లాడుతూ.. ఎక్కడ బౌలింగ్ చేయాలి? ఏ లైన్‌లో వేయాలో చెప్పారు. వారి సలహాలతో నా ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. అంతేకాకుండా నువ్వు బాగా బౌలింగ్ చేస్తున్నావు? ఇంకా బాగా బంతులు సంధిస్తావ్ అని ప్రోత్సహించారు.'అని హర్షిత్ రాణా చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌పై టీమిండియా పట్టు బిగించింది. 46 పరుగుల ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన భారత్ నిలకడగా ఆడుతూ భారీ స్కోర్ దిశగా సాగుతోంది. భారత ఓపెనర్లు యశస్వి జైస్వాల్(193 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్సలతో 90 బ్యాటింగ్), కేఎల్ రాహుల్(153 బంతుల్లో 4 ఫోర్లతో 62 బ్యాటింగ్) అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగారు. దాంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 172 పరుగులు చేసింది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:9246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiamma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com